# నిజం చెపుతాం

Nijam Cheputham

తెలుగు దినపత్రిక

సూర్యాపేట | ఆదివారం | 18-05-2025 | ఎడిటర్: కామళ్ల కాంతయ్య | సంపుటి: 4 | సంచిక:73 | పేజీలు: 4 | వెల: రూ.1/-


### మరోసారి మానవత్వం చాటుకున్న అనితసైన్యం

ఏపీ హోం మంత్రి అనిత మరోసారి మానవత్వాన్ని చాటుకున్నారు. విశాఖలో ఎయిర్ పోర్టుకు వెళ తుండగా... తాడిచెట్లపాలెం జంక్షన్ దగ్గర రోడ్డు ప్రమాదంలో గాయపడి అచేతనంగా పడిపోయిన ఒక యువకుడిని గమనించారు. వెంటనే తన కాన్వాయ్ ని ఆపించి, సహాయక చర్యలు చేపట్టారు. మెరుగైన వైద్యం కోసం వెంటనే సమీప ఆసుపత్రికి తరలించాలని పోలీసులను ఆదేశించారు.

### ముంబై నగరంలో బాంబు బెదిరింపు

ముంబై నగరంలో నేడు తీవ్ర కలకలం రేగింది. ముంబై అంతర్జాతీయ విమానాశ్రయం, ప్రఖ్యాత తాజ్ మహల్ ప్యాలెస్ హోటల్ కు బాంబు బెదిరింపులు వచ్చాయి. ఈ రెండు ప్రాంతాల్లో బాంబులు పెట్టినట్లు గుర్తుతెలియని వ్యక్తి నుంచి పోలీసులకు ఒక ఈ-మెయిల్ వచ్చింది. విమానాశ్రయం, తాజ్ హోటల్‌లో శక్తివంతమైన పేలుళ్లు జరుపుతామని హెచ్చరించాడు. దీంతో భద్రతా సిబ్బంది అప్రమత్తమైంది.

## చార్జీల పెంపు నిర్ణయాన్ని
# ఉపసంహరించుకోవాలి

-చార్జీల పెంపు నిర్ణయాన్ని ఉపసంహరించుకోవాలని సీఎం రేవంత్ రెడ్డికి లేఖ

- పేద, మధ్యతరగతి ప్రజలపై తీవ్ర ఆర్థిక భారం పడుతుందని ఆందోళన

- ప్రజా రవాణాను నిర్వీర్యం చేసేలా కాంగ్రెస్ ప్రభుత్వ చర్యలని విమర్శ

- బెంగుళూరు తరహాలో ఇక్కడ కూడా ధరలు పెంచి వ్యతిరేకత మూటగట్టుకోవద్దని హితవు

- ప్రైవేటు కంపెనీల లాభాలు కాకుండా, ప్రజా ప్రయోజనాలే చూడాలని డిమాండ్

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి బీఆర్ఎస్ ఎమ్మెల్యేల లేఖ



హైదరాబాద్,మే17,(నిజం చెపుతాం) హైదరాబాద్ నగరంలో మెట్రో రైలు ఛార్జీల పెంపు నిర్ణయాన్ని తక్షణమే వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేస్తూ బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి లేఖ రాశారు. ఈ మేరకు జీహెచ్ఎంసీ పరిధిలోని 11 మంది బీఆర్ఎస్ శాసనసభ్యులు నేడు ఈ లేఖను సీఎంకు పంపించారు. చార్జీల పెంపు నగరవాసులపై, ముఖ్యంగా పేద, మధ్యతరగతి వర్గాలపై తీవ్ర ఆర్థిక భారం మోపుతుందని వారు ఆందోళన వ్యక్తం చేశారు.తమ లేఖలో, బీఆర్ఎస్ హయాంలో ప్రారంభమైన మెట్రో రైలు సేవలను లక్షలాది మంది ప్రజలు, ఉద్యోగులు, విద్యార్థులు తమ ప్రధాన రవాణా మార్గంగా వినియోగిస్తున్నారని ఎమ్మెల్యేలు గుర్తు చేశారు. ఇప్పుడు కాంగ్రెస్ ప్రభుత్వం మెట్రో టికెట్ ధరలను పెంచాలని చూడటం వల్ల, నిత్యం ప్రయాణించే వారిపై ఇది పెనుభారంగా మారుతుందని వారు ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికే పెట్రోల్, నిత్యావసరాల ధరల పెరుగుదలతో సతమతమవుతున్న ప్రజలపై ఈ పెంపు మరింత భారం వేస్తుందని అన్నారు. టికెట్ ధరలను రూ.10 నుంచి రూ.20 వరకు పెంచితే, ఒక సాధారణ ప్రయాణికుడి నెలవారీ ఖర్చు కనీసం రూ.500 నుంచి రూ.600 వరకు పెరుగుతుందని, ఇది కుటుంబ బడ్జెట్‌ను దెబ్బతీస్తుందని వివరించారు.ప్రజా రవాణా వ్యవస్థల ప్రాథమిక ఉద్దేశం ప్రజలకు చవకైన, వేగవంతమైన, నమ్మకమైన సేవలు అందించడమేనని, కానీ కాంగ్రెస్ ప్రభుత్వ వైఖరి ప్రజా రవాణా వ్యవస్థను దెబ్బతీసేలా ఉందని ఎమ్మెల్యేలు ఆరోపించారు. సింగపూర్, బెర్లిన్, టోక్యో వంటి అంతర్జాతీయ నగరాల్లో ప్రభుత్వాలు సబ్సిడీలు ఇచ్చి ప్రజా రవాణాను ప్రోత్సహిస్తున్నాయని గుర్తు చేశారు. విశ్వనగరంగా అభివృద్ధి చెందాలన్న లక్ష్యంతో ఉన్న హైదరాబాద్‌లో కూడా ప్రజా రవాణాను బలోపేతం చేసి, తక్కువ ఖర్చుతో ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాల్సిన అవసరం ఉందని వారు సూచించారు.

## ఆపరేషన్ మొదట్లోనే పాక్‌కు సమాచారం
# అందించడం నేరం

- ఆపరేషన్ సిందూర్‌పై ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ సంచలన ఆరోపణలు

- రాహుల్ వ్యాఖ్యలను తీవ్రంగా ఖండించిన బీజేపీ, కేంద్ర విదేశాంగ శాఖ

- ఆపరేషన్‌పై పాకిస్థాన్‌కు ముందే సమాచారం ఇచ్చారన్న రాహుల్ గాంధీ వ్యాఖ్యలపై కేంద్రం స్పందన



న్యూఢిల్లీ,మే17,(నిజం చెపుతాం) పరేషన్ సిందూర్ పై ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ చేసిన వ్యాఖ్యలు రాజకీయంగా తీవ్ర దుమారం రేపాయి. ఆపరేషన్‌పై ముందే పాకిస్థాన్‌కు సమాచారం ఇవ్వడం 'నేరం' అంటూ రాహుల్ చేసిన ఆరోపణలను కేంద్ర విదేశాంగ శాఖ, బీజేపీ తీవ్రంగా ఖండించాయి. రాహుల్ గాంధీ తప్పుడు వార్తలు ప్రచారం చేస్తున్నారని బీజేపీ ఆరోపించింది.కాంగ్రెస్ ఎంపీ రాహుల్ గాంధీ 'ఎక్స్' వేదికగా విదేశాంగ మంత్రి ఎస్ జైశంకర్ మాట్లాడిన ఒక వీడియోను పంచుకున్నారు. మే 6, 7 తేదీల మధ్య రాత్రి జరిగిన ఆపరేషన్ సిందూర్ సమయంలో, ఉగ్రవాద స్థావరాలపై మాత్రమే దాడి చేస్తున్నామని, సైనిక స్థావరాలపై కాదని పాకిస్థాన్‌కు సందేశం పంపామని జైశంకర్ ఆ వీడియోలో చెప్పినట్లు ఉంది. "ఆపరేషన్ మొదలైనప్పుడు, మేము ఉగ్రవాద మౌలిక సదుపాయాలపై దాడులు చేస్తున్నామని, సైన్యంపై కాదని పాకిస్థాన్‌కు సందేశం పంపాము.

## దార్‌నాథ్‌లో ఎయిర్ అంబులెన్స్
# క్రాష్ ల్యాండింగ్...

- కేదార్‌నాథ్‌లో ఎయిర్ అంబులెన్స్‌కు ప్రమాదం
- హెలిప్యాడ్‌పై అత్యవసర ల్యాండింగ్‌లో ఘటన
- విరిగిపోయిన హెలికాప్టర్ తోక భాగం
- ఎయిమ్స్ రిషికేశ్ నుంచి కేదార్‌నాథ్‌కు ప్రయాణం
- హెలికాప్టర్‌లోని సిబ్బంది అంతా సురక్షితం
- తప్పిన పెను ప్రమాదం



కేదార్‌నాథ్‌లో ఎయిర్ అంబులెన్స్ హెలికాప్టర్ ప్రమాదానికి గురైంది. హెలిప్యాడ్‌పై అత్యవసరంగా ల్యాండ్ అవుతున్న సమయంలో ఈ ఘటన సంభవించింది. అదృష్టవశాత్తూ, ఈ ప్రమాదంలో హెలికాప్టర్‌లోని సిబ్బంది సురక్షితంగా ఉన్నారు.సమాచారం ప్రకారం, ఈ ఎయిర్ అంబులెన్స్ ఎయిమ్స్ రిషికేష్ నుంచి కేదార్‌నాథ్‌కు ప్రయాణిస్తోంది. కేదార్‌నాథ్ హెలిప్యాడ్‌పై అత్యవసరంగా ల్యాండ్ చేయడానికి ప్రయత్నించినప్పుడు, హెలికాప్టర్ తోక భాగం విరిగిపోయింది. ప్రమాదానికి గల కారణాలపై పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

## నీట్ పరీక్ష ఫలితాలకు బ్రేక్..

- నీట్ యూజీ 2025 ఫలితాల విడుదలకు బ్రేక్
- మద్రాస్ హైకోర్టు మధ్యంతర స్టే ఉత్తర్వులు
- మధ్యప్రదేశ్ హైకోర్టు ఇండోర్ బెంచ్ కూడా తాత్కాలిక నిలుపుదల
- పరీక్షా కేంద్రంలో కరెంట్ కోతపై విద్యార్థుల పిటిషన్
- జూన్ 2కు విచారణ వాయిదా వేసిన మద్రాస్ హైకోర్టు



న్యూఢిల్లీ,మే17,(నిజం చెపుతాం) దేశవ్యాప్తంగా లక్షలాది మంది విద్యార్థులు ఆసక్తిగా ఎదురుచూస్తున్న నీట్ యూజీ 2025 ప్రవేశ పరీక్ష ఫలితాల విడుదలకు తాత్కాలికంగా బ్రేక్ పడింది. ఈ ఫలితాలపై మద్రాస్ హైకోర్టు స్టే విధిస్తూ కీలక ఆదేశాలు జారీ చేసింది. దీంతో త్వరలో విడుదల కావాల్సిన ఫలితాల ప్రక్రియ నిలిచిపోయింది.వివరాల్లోకి వెళితే, మే 4వ తేదీన జరిగిన నీట్ యూజీ 2025 పరీక్ష సందర్భంగా ఒక పరీక్షా కేంద్రంలో విద్యుత్ సరఫరా నిలిచిపోవడం ఈ వివాదానికి కారణమైంది.




## తాలూ,తరుగుతో సతాయిస్తే
# ఊరుకునేది లేదు

- ధాన్యం సేకరణ జరిగిన వెంటనే రైతుకు రషీద్ తప్పకుండా ఇవ్వాలి
- బకాయి పడ్డ రైస్ మిల్లర్లు వెంటనే బకాయి మొత్తాన్ని చెల్లించాలి
- కాదు కూడదంటే కఠిన చర్యలు తప్పవు
- సమీక్ష సమావేశంలో మంత్రి జూపల్లి కృష్ణారావు

ఉమ్మడి మహబూబ్ నగర్ బ్యూరో మే 17 (నిజం చెపుతాం) వరి కొనుగోలు కేంద్రంలో తూకం చేసినప్పుడే తాలు, తరుగుతో కలుపుకొని ఎన్ని క్వింటాళ్ల ధాన్యం తూకం చేశారో రైతుకు రశీదు ఇవ్వాలని నిర్లక్ష్యం చేస్తే ఊరుకునేది లేదని రాష్ట్ర ఆబ్కారీ, పర్యాటక సాంస్కృతిక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు హెచ్చరించారు

# తెలంగాణ రైజింగ్ విజన్ బోర్డు ఏర్పాటు చేస్తాం

-బోర్డులో చేరాలని బెనర్జీకి ఆహ్వానం, ఆయన అంగీకారం

- ఫ్యూచర్ సిటీలో కళలు, సృజనాత్మకతకు ప్రాధాన్యం ఇవ్వాలని బెనర్జీ సూచన

- చేతివృత్తుల వారి కోసం ప్రత్యేక కోర్సులు ఏర్పాటు చేయాలని సలహా

- ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి

హైదరాబాద్,మే17,(నిజం చెపుతాం) ప్రఖ్యాత ఆర్థికవేత్త, నోబెల్ బహుమతి గ్రహీత అభిజిత్ బెనర్జీ, తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డితో సమావేశమయ్యారు. హైదరాబాద్‌లో జరిగిన ఈ భేటీ మర్యాదపూర్వకంగా జరిగింది. రాష్ట్ర అభివృద్ధికి సంబంధించిన పలు కీలక అంశాలపై వీరి మధ్య చర్చ జరిగింది.ఈ సమావేశంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఒక కీలక ప్రకటన చేశారు. రాష్ట్ర సమగ్రాభివృద్ధి లక్ష్యంగా త్వరలోనే 'తెలంగాణ రైజింగ్ విజన్ బోర్డు'ను ఏర్పాటు చేయనున్నట్లు ఆయన వెల్లడించారు. ఈ బోర్డులో భాగస్వాములు కావాలని అభిజిత్ బెనర్జీని ముఖ్యమంత్రి కోరారు. ఇందుకు అభిజిత్ బెనర్జీ సానుకూలంగా స్పందించారు.ఈ సందర్భంగా, రాష్ట్ర ప్రగతికి దోహదపడే పలు సూచనలను అభిజిత్ బెనర్జీ ముఖ్యమంత్రికి అందించారు.



## తెలంగాణలో మూడు రోజుల పాటు వర్షాలు

తెలంగాణ రాష్ట్రంలో రానున్న మూడు రోజుల పాటు పలు ప్రాంతాల్లో భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని హైదరాబాద్ వాతావరణ కేంద్రం ప్రకటించింది. పగటి ఉష్ణోగ్రతలు కూడా సాధారణం కంటే మూడు నుంచి ఐదు డిగ్రీల సెల్సియస్ వరకు తగ్గే అవకాశం ఉందని పేర్కొన్నారు.వాతావరణ శాఖ అంచనాల ప్రకారం, శనివారం, ఆదివారం రాష్ట్రంలోని కొన్ని జిల్లాల్లో చాలా చోట్ల తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు కురిసే అవకాశం ఉందని తెలిపారు.



## మంత్రి శ్రీధర్‌బాబుకు ఊరట

తెలంగాణ రాష్ట్ర మంత్రి శ్రీధర్‌బాబుకు కాళేశ్వరం ప్రాజెక్టు భూసేకరణకు సంబంధించిన వివాదంలో నాంపల్లి కోర్టులో ఊరట లభించింది. ఆయనతో పాటు మరో 12 మంది కాంగ్రెస్ నాయకులపై 2017లో నమోదైన కేసును న్యాయస్థానం కొట్టివేసింది. ఈ తీర్పు వెలువడిన అనంతరం మంత్రి శ్రీధర్‌బాబు మీడియాతో మాట్లాడుతూ, ఇది రైతుల విజయమని, చివరికి న్యాయమే గెలిచిందని సంతోషం వ్యక్తం చేశారు.2017లో కాళేశ్వరం ప్రాజెక్టు కోసం ఉమ్మడి కరీంనగర్ జిల్లాలో భూసేకరణపై ప్రజా విచారణ జరుగుతున్న సమయంలో భూములు కోల్పోతున్న రైతుల పక్షాన తాము నిలిచామని మంత్రి శ్రీధర్‌బాబు గుర్తుచేశారు.



# వెదిరే మధుసూదన్ రెడ్డి భౌతికాయానికి పూలమాలవేసి నివాళులర్పించిన: డిసిసిబి చైర్మన్ కుంభం శ్రీనివాస్ రెడ్డి

మునుగోడు మే 17 (నిజం న్యూస్):మునుగోడు మండలం,కొంపల్లి గ్రామ వాస్తవ్యులు సిఎం రేవంత్ రెడ్డి దగ్గరి బంధువు, కాంగ్రెస్ నాయకులు వెదిరే మేఘారెడ్డి తండ్రి వెదిరే మధుసూదన్ రెడ్డి (95 ) అనారోగ్యంతో హైదరాబాదులో నిన్న మృతి చెందగా శనివారం రోజున కొంపల్లి గ్రామంలోనీ వారి స్వగృహంలో భౌతికకాయానికి పూలమాలలు వేసి నివాళులర్పించిన డిసిసిబి చైర్మన్ కుంభం శ్రీనివాస్ రెడ్డి,కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు నారబోయిన రవి ముదిరాజ్ పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు...



# హనుమాన్ మాలదారులకు అన్నప్రసాద వితరణ చేసిన ఇల్లందుల మల్లేష్ గౌడ్

ఆలేరు మే 17 (నిజం చెపుతాం) యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు పట్టణంలోని బీరప్ప సన్నిధానం లో శనివారం నాడు మల్లికార్జున ఆగ్రో ఇండస్ట్రీస్ అధినేత ఇల్లందుల మల్లేష్ గౌడ్,మొరిగాడి మల్లేష్ గౌడ్, సముద్రాల వివేక్ లు హనుమాన్ మాల దారులకు అన్నప్రసాద వితరణ చేయడం జరిగింది.హనుమాన్ మాలదారులు పత్తి వెంకటేష్,పంతం కృష్ణ,బండ్రు సిద్దులు,జల్లి మహేష్,బండ్రు చంద్రం,బేతి వెంకటేష్,ఏగ్గిడి ఆంజనేయులు,బండ్రు శివ,బండ్రు ఉదయ్,దుడుక మహేష్,ఆలేటి ఎలందర్,రంజిత్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



# ఆలేరు నూతన సి.ఐ కొండల్ రావు ను సత్కరించిన పూల నాగయ్య

ఆలేరు మే 17 (నిజం చెపుతాం) యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు పోలీస్ స్టేషన్ కు నూతనంగా వచ్చేసిన సీ.ఐ కొండల రావు ను ఫ్రెండ్స్ క్లబ్ ఆలేరు పక్షాన క్లబ్ అధ్యక్షులు పూల నాగయ్య ఆధ్వర్యంలో మర్యాదపూర్వకంగా కలిసి సత్కరించడం జరిగింది.ఈ సన్మాన కార్యక్రమంలో కార్యవర్గ సభ్యులైన పూల సూర్య కుమార్,చంద్రకుమార్,యాట సందీప్,వట్టపు మాధవ్,బోడ సందీప్ మరియు క్లబ్ సభ్యులు పాల్గొన్నారు.



# రైతులకు అందుబాటులో పచ్చిరొట్ట ఎరువులు,విత్తనాలు

ఆలేరు మే 17 (నిజం చెపుతాం) యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు మండల రైతులకు ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘంలో (కో ఆపరేటివ్ బ్యాంకు) ఆలేరులో 50 శాతం రాయితీ పై పచ్చిరొట్ట ఎరువులైన జీలుగ మరియు జనుము విత్తనాలు అందుబాటులో వున్నాయనీ వ్యవసాయ విస్తరణ అధికారి అన్నారు.మొదటి విడతగా జీలుగ 200 బ్యాగులు,జనుము 25 బ్యాగులు వచ్చాయని తెలిపారు.పచ్చి రొట్టె ఎరువులైన జీలుగ మరియు జనుము విత్తనాలను తేదీ.19/05/2025 సోమవారం రోజున ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘంలో (కో ఆపరేటివ్ బ్యాంకు) దగ్గర రైతులకు అందజేస్తామని అన్నారు.జీలుగ విత్తనాలు 30 కిలోల సంచికి రూ.4,275 ఉంటుందని,ఇందులో సబ్సిడీ రూ.2137.50 పోను మిగతా రూ.2137.50 రైతు చెల్లించవలసి ఉంటుందనీ అన్నారు.జనుము విత్తనాలు 40 కిలోల సంచికి రూ.5,020 ఉంటుందని ఇందులో సబ్సిడీ రూ.2,510 పోను మిగతా రూ.2,510 రైతు చెల్లించవలసి ఉంటుందనీ,విత్తనాలు కావాల్సిన రైతులు ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం (కో ఆపరేటివ్ బ్యాంక్)కు ఆధార్ కార్డు,భూమి పాసు పుస్తకాల జీరాక్స్ తీసుకొని రావాలని అన్నారు.





# అమరుల కుటుంబాల ఆత్మీయ సభను జయప్రదం చేయండి

**- సిపిఎం మండల కార్యదర్శి దూపటి వెంకటేష్**

ఆలేరు మే 17 (నిజం చెపుతాం)మహా మనిషి దక్షిణ భారత కమ్యూనిస్టు ఉద్యమ నిర్మాత అమరజీవి పుచ్చలపల్లి సుందరయ్య విగ్రహ ఆవిష్కరణ కార్యక్రమం మే 19న భువనగిరి సిపిఎం జిల్లా కార్యాలయం లో జరుగుతుంది.అమరుల కుటుంబాల ఆత్మీయ సభ ను జయప్రదం చేయండనీ సి.పీ.ఐ మండల కార్యదర్శి దూపటి



వెంకటేష్ పిలుపునిచ్చారు.ఈ నేపథ్యంలోనే వీర తెలంగాణ సాయుధ రైతాంగ పోరాట అమరవీరుల కుటుంబాలు,ఉద్యమ రణంలో శత్రు మూకల చేతిలో హత్యకు గురైన వీర యోధుల కుటుంబాలు,సమ కాలీన విప్లవ మార్గంలో జిల్లా,డివిజన్ స్థాయిలో పనిచేస్తూ భౌతికంగా దూరమైన కామ్రేడ్స్ కుటుంబాలతో ఆత్మీయ సమావేశాన్ని ఏర్పాటు చేస్తున్నామన్నారు.

# రైతులకు ఉచితంగా ఆర్గానిక్ గ్రోత్ మందుల పంపిణి

**- ఆర్ట్ అఫ్ గివింగ్ పేరుతో సేవా కార్యక్రమాలు**
**- నల్లగంతుల రవి జిల్లా కోఆర్డినేటర్.**

డిండి మే 17, నిజంచెపుతాం :డిండి పట్టణంలో “ఆర్ట్ ఆఫ్ గివింగ్” పేరుతో స్థానిక వ్యవసాయ మార్కెట్ అవరణంలో రైతులకు ఆర్గానిక్ గ్రోత్ మందుల పంపిణి కార్యక్రమం చేసారు. “నైబర్ గుడ్” అనే నినాదంతో ప్రొఫెసర్ అచ్యుత్ సమంత గారి పిలుపుమేరకు తెలంగాణ వ్యాప్తంగా అనేక సేవా కార్యక్రమాలు చేపట్టాలని కోరడంతో సేవ కార్యక్రమంలో భాగంగా డిండి లో ఫెర్టిలైజర్ బాటిల్స్ పంపిణి కార్యక్రమం నిర్వహించము అని నిర్వాహకులు తెలిపారు. కార్యక్రమంలో జిల్లా కో ఆర్డినేటర్ రవి నల్లగంతుల మాట్లాడుతూ రైతులకు సేవ చేయడం వారికి అండగా ఉండటం ప్రతి ఒక్కరి బాధ్యత అని సమాజంలో నిరుపేదలకు సేవ చేయడం




మా బాధ్యత అని ప్రతి ఒక్కరిలో సామాజిక సేవను అలవాటు చేయడానికి ప్రయత్నిస్తాము అని యువత సేవ కార్యక్రమాలు చేయడం ద్వారా సామాజిక అభివృద్ధి జరుగుతుంది అని కోరారు. కార్యక్రమంలో నాయకులు మొగిలి దుర్గా ప్రసాద్,సేవ బృందం సభ్యులు లక్ష్మి నరసింహ తదితరులు పాల్గొన్నారు.

# జిల్లా స్థాయి శిక్షణ తరగతులను విజయవంతం చేయాలి

**- తెలంగాణ రాష్ట్రంలో ప్రైవేట్ ఇంజనీరింగ్ కాలేజీల అక్రమాలపై విచారణ జరిపించాలి**
**- ఎస్ఎఫ్ఐ కేంద్ర కమిటీ సభ్యులు మేడబోయిన మమత**




యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో 17(నిజం చెపుతాం)మే 21 నుండి 25 వరకు చౌటుప్పల్ పట్టణ కేంద్రంలో జరుగు జిల్లా నాయకత్వ స్థాయి శిక్షణ తరగతులను జయప్రదం చేయాలని తెలంగాణ రాష్ట్రంలో ఇంజనీరింగ్ ఫీజుల పెంచే నిర్ణయాని విరమించుకోవాలని ఎస్ఎఫ్ఐ కేంద్ర కమిటీ సభ్యులు మమత డిమాండ్ చేశారు. శనివారం ఎస్ఎఫ్ఐ యాదాద్రి భువనగిరి జిల్లా కమిటీ భువనగిరి జిల్లా కేంద్రంలోని సుందరయ్య భవనంలో ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు చింతల శివ అధ్యక్షతన సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సమావేశానికి కేంద్ర కమిటీ సభ్యులు మేడబోయిన మమత హాజరై మాట్లాడుతూ...మే 21 నుండి 25 వరకు పట్టణంలో జరుగు జిల్లా నాయకత్వం స్థాయి శిక్షణ తరగతులు నిర్వహించడం జరుగుతుందని, తెలంగాణ రాష్ట్రంలో ప్రైవేటు ఇంజినీరింగ్ కళాశాలలు విద్యార్థుల సంఖ్యకు అనుగుణంగా అధ్యాపలకులను నియమించకుండా బయోమెట్రిక్ విధానాన్ని అమలు చేయటం కోసం సిలికాన్ వేలి ముద్రలని వేస్తూ అక్రమంగా అధ్యాపలకులు ఎక్కువగా ఉన్నారనే పేరుతో ప్రభుత్వాన్ని ఉన్నత విద్యామండలిని ప్రైవేట్ ఇంజనీరింగ్ కళాశాలలు మోసం చేస్తున్నాయి,తెలంగాణ రాష్ట్రంలో 175 ఇంజనీరింగ్ కళాశాలలు ఉండగా అందులో కేవలం పదుల సంఖ్యలో ఉన్న ఇంజనీరింగ్ కళాశాలలు మాత్రమే టిఎఎఫ్ఆర్సి నిబంధనలకు అనుగుణంగా అధ్యాపకులు సౌకర్యాలు కలిగి ఉన్నాయి. మిగతా కాలేజీలలో ఎక్కడ కూడా ఆ రూపంలో అనుమతులు లేవు. రీయంబర్స్‌మెంట్‌ను పొందాలనే దరుద్దేశంతో విద్యార్థులను చేర్పించుకోవటం కోసం కొత్తకొత్త కోర్సుల పేరుతో లక్షల రూపాయలు ఫీజులు పెంచుతున్నారు. తెలంగాణ రాష్ట్రంలో కూడా సుమారు 2 లక్షల 40 వేల నుండి ఒక లక్షా 75 వేల కాలేజీల ఫీజులు పెంచాలని ప్రతి పాదనలు తెలంగాణ అడ్మిషన్ ఫీ రెగ్యులేషన్ కమిటీ (టిఎఎఫ్ఆర్సి)కి ఇచ్చారు. ఇందులో ప్రధానంగా టిఎఎఫ్ఆర్సి దగ్గర ఈ ఫీజులు నిర్ణయించడం కోసం మేము అధ్యాపకుల మీద ఎక్కువగా ఖర్చు పెడుతున్నామని, మౌలిక వసతులు కల్పించిడం కోసం ఖర్చు పెడుతున్నామని చెబుతున్నారు. కొన్ని వందల కోట్ల అవినీతికి పాల్పడే ప్రయత్నం చేస్తున్నారు. దీనితో పాటు సరైన సౌకర్యాలు లేకుండా అలాగే ఒకొక్క ఇంజనీరింగ్ కాలేజిలో 14 లక్షల నుండి 20 లక్షలు అక్రమ డొనేషన్లు తీసుకుంటున్న పరిస్థితి తెలంగాణలో ఉంది. ఈ రూపంలో ఇంజనీరింగ్ కాలేజీలలో ఉన్న లోపాల మీద సిఎం ఉన్నత స్థాయి కమిటీ సమీక్ష చేసి చర్యలు తీసుకోవాలి. అలాగే ఫీజులు పెంచకుండా తగ్గించే ప్రయత్నం చేయాలి. ఇంజనీరింగ్ కాలేజీల అక్రమాలనన్నింటిని బయట పెట్టి తెలంగాణ రాష్ట్రంలో పేద విద్యార్థులందరికీ ఇంజనీరింగ్ విద్యను అందించే ప్రయత్నం చేయాలని ఎస్ఎఫ్ఐ డిమాండ్ చేస్తుంది. శిక్షణ తరగతులకు జిల్లా వ్యాప్తంగా జిల్లా నాయకులు పాల్గొనడం జరుగుతుందని జిల్లా క్లాసులు జయప్రదం కోసం విద్యార్థులు విద్యావేత్తలు ప్రజా ప్రతిని జయప్రదం కోసం కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఇంకా ఈ కార్యక్రమంలో మాజీ రాష్ట్ర అధ్యక్షులు కల్లూరి మల్లేశం,జిల్లా కార్యదర్శి లావుడియ రాజు,జిల్లా ఉపాధ్యక్షులు వేముల నాగరాజు,ఈర్ల రాహుల్,సహాయ కార్యదర్శి తిగుళ్ల శ్రీనివాస్ జిల్లా కమిటీ సభ్యుడు బుగ్గ ఉదయ్, నరేందర్,హిందు రాణి తదితరులు పాల్గొన్నారు.

# అనాధ వృద్ధాశ్రమంలో అన్నదాన కార్యక్రమం





**-పిసిసి ప్రధాన కార్యదర్శి పోత్నక్ ప్రమోద్ కుమార్**

యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో 17(నిజం చెపుతాం)యాదాద్రి భువనగిరి జిల్లా రాయగిరి గ్రామంలో శ్రీ సహృదయ అనాధ వృద్ధాశ్రమంలో శనివారం రోజు తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు శ్రీ బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ సంధ్య రాణి గార్ల వివాహ మహోత్సవం సందర్భంగా తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ ప్రధాన కార్యదర్శి శ్రీ పోత్నక్ ప్రమోద్ కుమార్ ఆధ్వర్యంలో సహృదయ అనాధ వృద్ధాశ్రమంలో ఉన్న వయోవృద్ధులకు అన్నదానం పండ్లు బ్రెడ్లు పంపిణీ కార్యక్రమం చేసి అనాధలకు స్వయంగా అన్నం వడ్డించడం జరిగింది సందర్భంగా పిసిసి ప్రధాన కార్యదర్శి పోత్నక్ ప్రమోద్ కుమార్ మాట్లాడుతూ...మహేష్ కుమార్ గౌడ్ పేద బడుగు బలహీన కుటుంబంలో జన్మించి చిన్ననాటి నుండి కాంగ్రెస్ పార్టీ పట్ల ఆకర్షితులై విద్యార్థి సంఘం ఎన్ ఎస్ యు ఐ రాష్ట్ర అధ్యక్షునిగా,యూత్ కాంగ్రెస్ జాతీయ నాయకునిగా,కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ పనిచేస్తూ అంచలంచలుగా ఎదిగిన మహేష్ అన్నకి శ్రీయాదగిరి లక్ష్మీనరసింహస్వామి కృపతో అష్ట ఐశ్వర్యాలు ఆయురారోగ్యాలను వాళ్ళ కుటుంబానికి కలగాలని వారు నిర్వహిస్తున్న తెలంగాణ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర అధ్యక్షులు పదవికి భగవంతుడు అండగా ఉండి పేద కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలకు గత 40,50 సంవత్సరాల నుండి కాంగ్రెస్ పార్టీకి కట్టుబడి ఉండి క్రమశిక్షణగా పని చేస్తున్న కార్యకర్తలకు అండగా ఉండే విధంగా ఎలాంటి అవరోధాలు లేకుండా కాంగ్రెస్ పార్టీ క్యాడర్ ను కాపాడాలని కోరారు రానున్న రోజులలో మరి ఉన్నత స్థాయికి ఎదగాలని కోరుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్మన్ బర్రె జహంగీర్ పట్టణ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు పటికల ప్రదీప్ సేవాదళ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బాలరాజ్ డాకురి ప్రకాష్ గ్యాస్ చిన్న దాసరి మధు సాయి అనాధాశ్రమంలోని వయోవృద్ధులు తదితరులు పాల్గొన్నారు.

# చలివేంద్రం దగ్గర పులిహోర మజ్జిగ పంపిణీ కార్యక్రమం

**- గుండా సత్యనారాయణ పద్మావతి దంపతులఆధ్వర్యంలో.**

నేరేడుచర్ల మే,17 (నిజం చెపుతాం న్యూస్): వాసవి క్లబ్ వనితా క్లబ్ వారి ఆధ్వర్యంలో శనివారం ఉదయం 10 గంటలకు గుండా సత్యనారాయణ ధర్మపత్ని పద్మావతి కూతురు అల్లుడు, అరుణ %ఎ/శీ% రాము పుత్రికలు శ్రావ్య టెన్త్ క్లాస్ 91% సీబీస్ శృతి 8వ తరగతి 91% సీబీస్ ఉత్తీర్ణులు అయిన సందర్భంగా చలివేంద్రం దగ్గర పాయసము,పులిహోర పంపిణీ చేయనైనది ఇట్టి కార్యక్రమమునకు హాజరైన వారు గుండా సత్యనారాయణ,పద్మావతి, అరుణ, శ్రావ్య,శృతి, గుండా అరవింద్ కుమార్, డిస్ట్రిక్ట్ చైర్మన్ కొత్త లక్ష్మణ్, జోన్ చైర్మన్ లక్ష్మీనరసింహారావు,వాసవి క్లబ్ అధ్యక్షులు అయితా కృష్ణ



సుమంత్,సెక్రటరీ గర్నె వాసు, ట్రెజరర్ చెరుకు రాము, వనిత క్లబ్ అధ్యక్షులు అధ్యక్షురాలు గర్నె జ్యోతి, సెక్రటరీ చెరుకు కవిత, తడకమల్ల స్వామి,ఊట్కూరు నటరాజ్,కట్టమూరి మధు, అనిల్, జెగిని శ్రీను,తదితరులు పాల్గొన్నారు.

# డప్పు కళాకారుడు సతీష్‌కు ఘన సన్మానం

నేరేడుచర్ల, మే 17(నిజం చెపుతాం న్యూస్):నేరేడుచర్ల జిల్లా ప్రజా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఏర్పాటు చేసిన వేసవి శిక్షణ శిభిరంలో పాల్గొన్న విద్యార్థులకు డప్పు ధరువుతో అలరించడంతో పాటు విద్యార్థులకు నేర్పిస్తున్న ప్రముఖ డప్పు కళాకారుడు అమరవరపు సతీష్ కు శనివారం ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఎంఈవో సత్యనారాయణ రెడ్డి, పాఠశాల ప్రధానోపాధ్యాయులు బట్టు మదు మాట్లాడుతూ విద్యార్థులు వేసవి శిక్షణ శిబిరంలో స్వేచ్ఛగా వారి వారి అభిరుచుల మేరకు ఆటలు, కళలు, యోగా, పాఠ్యాంశాల అభ్యసనంలో చురుకుగా పాల్గొనడం అభినందనీయమన్నారు. తన



డప్పు ధరువు కళతో ఈ ప్రాంతానికి గుర్తింపు తెస్తున్న సతీష్, వేసవి శిబిరానికి హాజరై విద్యార్థులకు డప్పు దవురులో మెలుకువలు నేర్పడం సంతోషంగా ఉందన్నారు. అనంతరం వాసవి క్లబ్ ఆధ్వర్యంలో అల్పాహారం పంపిణీ చేశారు. కార్యక్రమంలో వాసవి క్లబ్ అధ్యక్షులు అయిత కృష్ణ సుమంత్, జోన్ చైర్మన్ గెల్లి లక్ష్మీనర్సింహారావు, కార్యదర్శి గరిణె వాసు, కోశాధికారి చెరుకు రాము, వనిత క్లబ్ అధ్యక్షురాలు గరిణె జ్యోతి, కార్యదర్శి చెరుకు కవిత, జిల్లా ఆర్యవైశ్య సంఘం ఉపాధ్యక్షుడు గుండా సత్యనారాయణ, కట్టమూరి మదు. ఉపాధ్యాయులు యాదగిరి, సైదులు, బాలు, సరస్వతి, వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

## మున్సిపాలిటీలోని సమస్యలు పట్టించుకోని అధికారులు

- మున్సిపాలిటీ పరిధిలోని శాంతినగర్లో.
- రోడ్డుపైనే డ్రైనేజీ వాటర్ నిల్వ ఉండటంతో ఇబ్బందికరంగా ఉన్నదని.
- నివాస గృహాల వారు తెలిపారు.
- కోట్ల గడ్డ పరిధిలో మిషన్ భగీరథ మెయిన్ వాల్ పగిలి పోయింది.
- రోడ్డుపై వెళ్లేవారు చాలా ఇబ్బందికి గురి అవుతున్నారు.
- మున్సిపల్ అధికారులు మిషన్ భగీరథ అధికారుల స్పందించి.
- వెంటనే మరమ్మతులు చేయించాలి.





నేరేడుచర్ల మే, 17(నిజం చెపుతాం న్యూస్) నేరేడుచర్ల మున్సిపాలిటీ వారి సమస్యలు శనివారం మున్సిపాలిటీ పరిధిలో 8వ వార్డు శాంతినగర్ నుండి పాత నేరేడుచర్ల వెళ్ళే దారిలో గత నెల నుండి డ్రైనేజ్ నీరు నడిరోడ్డు పైనే నిల్వ ఉండటంతో అటు ఇటు రాకపోకలు పోయే వారికి చాలా ఇబ్బందికరంగా మారిన ఆ గుంటలో డ్రైనేజ్ నీరు వల్ల ప్రజలు రాకపోకలకు ఇబ్బంది పడుతున్నారు . వెంటనే అధికారులు స్పందించి ఆ గుంటను డ్రైనేజీ సమస్య పరిష్కరించాలని ఆ గ్రామ ప్రజలు కోరుతున్నారు. అదే వార్డు పరిధిలోని పాత నేరేడుచర్ల కు వెళ్లే దారిలో రామాపురంఅడ్డా రోడ్డు దగ్గర మిషన్ భగీరథ మెయిన్ వాల్ పగిలి నెల రోజులు కావస్తున్న మరి రోడ్డుపై మెయిన్ వాలు పగిలి ఉండటంతో వానాదారులకు ఇబ్బందికరంగా ఉంది ఆ మెయిన్ వాల్ లో ఇద్దరూ టూవీలర్ నుంచి పడి దెబ్బలు తగిలించుకున్నారు కోట్ల గడ్డ వాసులు ఎండాకాలం కావడంతో చాలా ఇబ్బంది పడుతున్నారు ఇక్కడ ఐరన్ మెయిన్ వాల్ బాగుంటుంది అని ఆ ప్రాంత వాసులు కోరుతున్నారు అధికారులు వెంటనే స్పందించి మిషన్ భగీరథ మెయిన్ వాల్ బాగు చేయించి చుట్టుపక్కలగృహ నివాసస్థులు అధికారులను కోరుతున్నారు.

## విధి నిర్వహణలో నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్న మిషన్ భగీరథ అధికారులు...





**- మిషన్ భగీరథ పైపులు లీకేజీ.**
**- వేసవికాలంలో మిషన్ భగీరథ నీరు వృధా.**

నేరేడుచర్ల మే 17(నిజం చెపుతాం న్యూస్):నేరేడుచర్ల మున్సిపాలిటీ పరిధిలోని కొత్త బస్టాండ్ దగ్గరలో ఉన్నటువంటి బ్రిడ్జి కింద మిషన్ భగీరథ పైప్ లీకేజీ వాటర్ పోతున్న దృశ్యం పట్టించుకోని అధికారులు. గత పది రోజులుగా అదే పరిస్థితి మున్సిపాలిటీ పరిధిలోని కొన్ని వార్డులకు మిషన్ భగీరథ నీరు రావడం లేదు వేసవికాలంలో కూడా అధికారులు పట్టించుకోవడం లేదు మిషన్ భగీరథ అధికారులు కొన్ని ట్యాంకుల ద్వారానే నీరు వదులుతున్నారు మున్సిపాలిటీలో కొన్ని వార్డు ఏరియాలకు భగీరథ నీరు రాక ప్రజలు ఇబ్బంది పడుతున్నారు అధికారుల స్పందించి వెంటనే కేజీల మరమ్మతులు చేయించి నీరు వచ్చే విధంగా చూడగలరు.

## డప్పు కళాకారుడు సతీష్కు ఘన సన్మానం

నేరేడుచర్ల, మే 17(నిజం చెపుతాం న్యూస్): నేరేడుచర్ల జిల్లా ప్రజా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఏర్పాటు చేసిన వేసవి శిక్షణ శిభిరంలో పాల్గొన్న విద్యార్థులకు డప్పు ధరువుతో అలరించడంతో పాటు విద్యార్థులకు నేర్పిస్నున్న ప్రముఖ డప్పు కళాకారుడు అమరవరపు సతీష్ కు శనివారం ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఎంఈవో సత్యనారాయణ రెడ్డి, పాఠశాల ప్రధానోపాధ్యాయులు బట్టు మదు మాట్లాడుతూ విద్యార్థులు వేసవి శిక్షణ శిబిరంలో స్వేచ్ఛగా వారి వారి అభిరుచుల మేరకు ఆటలు, కళలు, యోగా, పాఠ్యాంశాల అభ్యసనంలో చురుకుగా పాల్గొనడం అభినందనీయమన్నారు. తన డప్పు ధరువు కళతో ఈ ప్రాంతానికి గుర్తింపు తెస్తున్న సతీష్, వేసవి శిబిరానికి హాజరై విద్యార్థులకు డప్పు దవురులో మెలుకువలు నేర్పడం సంతోషంగా ఉందన్నారు. అనంతరం వాసవి క్లబ్ ఆధ్వర్యంలో అల్పాహారం పంపిణీ చేశారు. కార్యక్రమంలో వాసవి క్లబ్ అధ్యక్షులు అయిత కృష్ణ సుమంత్, జోన్ చైర్మన్ గెల్లి లక్ష్మీనర్సింహారావు, కార్యదర్శి గరిణె వాసు, కోశాధికారి చెరుకు రాము, వనిత క్లబ్ అధ్యక్షురాలు గరిణె జ్యోతి, కార్యదర్శి చెరుకు కవిత, జిల్లా ఆర్యవైశ్య సంఘం ఉపాధ్యక్షుడు గుండా సత్యనారాయణ, కట్టమూరి మదు. ఉపాధ్యాయులు యాదగిరి, సైదులు, బాలు, సరస్వతి, వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.




## ప్రభుత్వ హాస్పటల్ నిర్మాణానికి 20 లక్షలు నిధులు మంజూరు

**- భారీ నీటి పారాదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి.**

నేరేడుచర్ల మే 17 (నిజం చెపుతాం న్యూస్ ):నేరేడుచర్ల మండల పరిధిలోని పత్తేపురం గ్రామ పంచాయతీ నందు 15 ఫైనాన్స్ నిధుల నుంచి గవర్నమెంట్ హాస్పటల్ సబ్ సెంటర్ కి 20 లక్షల రూపాయలు తెలంగాణ రాష్ట్ర పౌర సరఫరాల శాఖ %డ% నీటిపారుదల శాఖ మంత్రి నలమాద ఉత్తమ్ కుమార్ రెడ్డి చే నేరేడుచర్ల మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కొణతం చిన్న వెంకటరెడ్డి నిధులు మంజూరు చేయించారు. హాస్పటల్ నిర్మాణ ప్రారంభోత్సవాన్ని శనివారం మండల కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కట్టా రామారావు ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో పత్తేపురం గ్రామ పంచాయితీ కార్యదర్శి వెంకటరెడ్డి కాంగ్రెస్ పార్టీ మండల సీనియర్ నాయకులు పారుపల్లి సత్యనారాయణ మండల కాంగ్రెస్ ఉపాధ్యక్షులు రామకృష్ణ,పత్తేపురం గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నూకల రాంరెడ్డి మేకల వెంకటరెడ్డి, మల్లారెడ్డి,మచ్చ గోపాల్,పిల్లుట్ల వెంకటయ్య, మచ్చ మహేష్,మచ్చ వెంకన్న,పీహెచ్ఎల్ ప్రమీల,అరవింద్, శ్రీలత, కావేరి,తదితరులు పాల్గొన్నారు.



## ముమ్మరంగా బడిబాట కార్యక్రమం




**- మండల విద్యాధికారి కాటయ్య ఇంజమూరి విస్తృత పర్యటన**

మే 17 పాలక వీడు నిజం చెపుతాం న్యూస్ :ఈరోజు పాలకవీడు మండలంలోని అన్ని ప్రాథమిక పాఠశాలలో మరియు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో బడిబాట కార్యక్రమం ప్రధానోపాధ్యాయులు ఉపాధ్యాయులు ఆధ్వర్యంలో ముమ్మరంగా జరిగిందని మండల విద్యాధికారి కాటయ్యయింజమూరి తెలియపరిచారు ఈరోజు పాలకీడు మండలంలో ఉన్న అన్ని పాఠశాలల ఉపాధ్యాయులు వారి వారి గ్రామాలలోని బడిఈడు పిల్లలను పాఠశాలల్లో చేర్పించుటకు తల్లిదండ్రులను గ్రామ పెద్దలను సమ భావన సంఘాలు గ్రామాలలో ఉన్న వివిధ రకాల యువజన సంఘాల ఆధ్వర్యంలో బడిబాట కార్యక్రమాన్ని ముమ్మరంగా నిర్వహించడం జరిగింది. పాలకవీడు మండల కేంద్రంలో ఉన్న జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మండల విద్యాధికారి ఆధ్వర్యంలో బడిబాట కార్యక్రమం పాఠశాల ఉపాధ్యాయులు అందరూ పాల్గొని పాలకవీడు గ్రామంలో నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ నాణ్యమైన గుణాత్మక విద్య కేవలం ప్రభుత్వ పాఠశాలలోనే లభిస్తుందని విద్యార్థుల సర్వతో ముఖాభివృద్ధి జరగాలంటే ప్రభుత్వ పాఠశాలలోనే సాధ్యమని పేర్కొన్నారు విశాలమైన తరగతి గదులు ఆటస్థలాలు కలిగిన ప్రభుత్వ పాఠశాలలకు మీ విద్యార్థులను పంపి వారి యొక్క సమగ్ర అభివృద్ధికి తోడ్పడాలని తల్లిదండ్రులకు ఆయన విజ్ఞప్తి చేశారు ఈ కార్యక్రమంలో మండలంలో ఉన్న ప్రాథమిక పాఠశాలల ప్రధానోపాధ్యాయులు మరియు ఉపాధ్యాయులు వారి వారి పాఠశాలల పరిధిలో బడిబాటను ముమ్మరంగా నిర్వహించటం జరిగింది ఈ కార్యక్రమం మండల విద్యాధికారి సంతోషం వ్యక్తపరుస్తూ ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థుల సంఖ్యను పెంచవలసిన బాధ్యత తల్లిదండ్రులు ఉపాధ్యాయులు అదేవిధంగా గ్రామ పెద్దల యొక్క బాధ్యతగా గుర్తెరిగి ప్రభుత్వ విద్యను పేదలకు అందే విధంగా కృషి చేయడానికి సహాయపడాలని కోరారు.

## చిల్లేపల్లి వద్ద పోలీస్ అంతర్ రాష్ట్ర చెక్ పోస్టు ఏర్పాటు

**- ప్రతి వాహనాన్ని క్షుణ్ణంగా తనిఖీ చేయాలని పోలీస్ సిబ్బందికి తెలిపిన.**
**- హుజూర్నగర్ సర్కిల్ ఇన్స్పెక్టర్ చరమందరాజు.**



నేరేడుచర్ల మే, 17(నిజం చెపుతాం న్యూస్):నేరేడుచర్ల మండలంలోని చిల్లేపల్లి వద్ద పోలీసులు ఏర్పాటు చేసిన అంతర్ రాష్ట్ర చెక్ పోస్ట్ ను శనివార సీఐ చరమంద రాజు ఆకస్మికంగా తనిఖీ చేశారు . ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బక్రీద్ సందర్భంగా వివిధ ప్రాంతాల నుండి గోవులను తరలిస్తున్నారని వాటి నియంత్రణతో పాటు అలాగే నకిలీ విత్తనాలను అక్రమంగా ధాన్యాన్ని తరలించకుండా ఉండేందుకు ఈ చెక్ పోస్ట్ ను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ప్రతిరోజు ఒక ఏ.ఎస్.ఐ తో పాటు నలుగురు కానిస్టేబుల్ ఈ చెక్ పోస్ట్ వద్ద విధులు నిర్వహిస్తారని తెలిపారు. వచ్చే వాహనాల స్పీడును తగ్గించి ఆపాలంటే స్టాపర్లు అవసరం ఉంటాయని... గుర్తించిన ఆయన వెంటనే చెక్ పోస్ట్ వద్ద స్టాపర్లను ఏర్పాటు చేయాలని ఎస్సై రవీందర్ కు ఫోన్ లో సమాచారం అందించారు. వచ్చే ప్రతి వాహనాన్ని ఆపి క్షుణ్ణంగా తనిఖీ చేయాలని చెక్ పోస్ట్ వద్ద విధులు నిర్వహిస్తున్న పోలీసులకు ఆదేశించారు.

## బూత్ అధ్యక్షులు గోపి కుటుంబ సభ్యులను పరామర్శించిన జిల్లా అధ్యక్షురాలు చల్ల శ్రీలతరెడ్డి

హుజూర్ నగర్ మే 17 నిజం చెపుతాం న్యూస్హు జుర్నగర్ పట్టణ బిజెపి బూత్ అధ్యక్షులు పురాణం గోపి ఇటీవలే ఆకస్మికంగా మరణించగా, గోపి గారి మరణానికి చింతిస్తూ వారి ఆత్మకు శాంతి చేకూరాలని ప్రగాఢ సానుభూతి తెలియజేసి వారి కుటుంబ సభ్యులను పరామర్శించి, వారి కుటుంబానికి అండగా ఉంటానని హామీ ఇచ్చి, 10,000/- ఆర్థిక సహాయాన్ని అందిజేసిన బిజెపి సూర్యాపేట జిల్లా అధ్యక్షురాలు చల్ల శ్రీలతరెడ్డిఇట్టి పరామర్షలో హుజుర్నగర్ పట్టణ అధ్యక్షులు అంబాల నరేష్ గౌడ్, స్టేట్ కౌన్సిల్ మెంబర్ ఉమామహేశ్వరరావు, జిల్లా కౌన్సిల్ మెంబర్ కోటిరెడ్డి, బిజెపి నాయకులు కొండా హరీష్ గౌడ్, గుండా గోపి, కంటు నాగరాజు, కొల్లోజు నాగేంద్రచారీ, మేళ్లచెర్వు లక్ష్మన్,



బల్వ%శీ%త్ సింగ్ తదితరులు పాల్గొన్నారు

## తల్లిదండ్రులు ఉపాధ్యాయుల సమావేశం

గరిడేపల్లి మే 17 (నిజం చెపుతాం) గ్రామపంచాయతీ స్థాయిలో నేడు తల్లిదండ్రు లు ఉపాధ్యాయుల సమావేశం ఎమ్మార్సీ గరిడేపల్లి నందు మండల విద్యాధికారి పానుగోతు చత్రు నాయక్ అధ్యక్షతన నిర్వహించడం జరిగింది. శనివారం రోజు ఈ సమావేశమును ఉద్దేశించి మండల విద్యాధికారి చత్రు నాయక్ మాట్లాడుతూ ప్రభుత్వ బడుల్లో విద్యార్థుల సంఖ్య పెంచుటకు పాఠశాల చైర్ పర్సన్స్, స్వయం సహాయక మహిళా సంఘాల సభ్యులు, ఉపాధ్యాయులు అందరూ ఒక ప్రణాళిక బద్ధంగా పనిచేసే విద్యార్థుల సంఖ్య పెంచాలని సూచించడమైనది. అలాగే కేజీబీవీ ఎస్ఓ శైలజ మాట్లాడుతూ ప్రభుత్వ బడులో ఒత్తిడి లేని గుణాత్మకమైన విద్య బోధిస్తారని తెలపడం అయింది. గుండాలమిట్ట ప్రధానోపాధ్యాయులు రవినాయక్ మాట్లాడుతూ ప్రభుత్వ బడులలో లో అన్ని రకాల వసతుల తో ఇంగ్లీష్ మీడియంలో



విద్యాబోధన జరుగుతున్నది. కాబట్టి తల్లిదండ్రులు ప్రభుత్వ బడుల్లో పిల్లలను పంపాలని కోరారు. ఇట్టి సమావేశంలో వివిధ పాఠశాలల చైర్పర్సన్లు, ఉపాధ్యాయులు బుచ్చిరెడ్డి, సాయిలు, సౌజన్య, సీఆర్పీలు అశోక్, రామకృష్ణ మహిళా సంఘ సభ్యులు పాల్గొన్నారు

## గరిడేపల్లి మండల రైతులు మరియు ప్రజలకి ముఖ్య సమాచారం

గరిడేపల్లి మే 17 (నిజం చెపుతాం) శనివారం రోజు గరిడేపల్లి పోలీస్ స్టేషన్ సబ్ ఇన్స్పెక్టర్ చలికంటి నరేష్ ప్రజలకు, రైతులకు సూచనలు చేశారు. ముఖ్యంగా వ్యవసాయ బావులు, పొలాల వద్ద మోటార్లు వదిలి ఉంచకండి. ఇటీవల మోటార్లు మరియు ఇతర విలువైన సామాగ్రి దొంగతనానికి గురవుతున్న సందర్భాలు పెరుగుతున్నాయి. రైతులు తమ వ్యవసాయ మోటార్లను ఇంటికి తీసుకెళ్లి భద్రంగా ఉంచుకోవాలి. ఇంకా, గ్రామాలలో కూడా దొంగతనాల ప్రమాదం ఉన్నందున ప్రతి ఒక్కరూ అప్రమత్తంగా ఉండాలి. ఎవరైనా కుటుంబ బంధువుల వద్దకు లేదా ఇతర ప్రాంతాలకు ప్రయాణించాలనుకుంటే, దయచేసి ముందు స్థానిక పోలీస్ స్టేషన్ను సమాచారం ఇవ్వగలరు. అలాగే, గ్రామంలో అనుమానాస్పద వ్యక్తులు కనిపిస్తే, వెంటనే 100 నంబర్కు లేదా గరిడేపల్లి పోలీస్ స్టేషన్కు సమాచారం ఇవ్వాలి. ఈ చర్యలు మీరే మొదట తీసుకుంటే, మన గ్రామంలో శాంతి భద్రతలు కాపాడుకోవచ్చు. పోలీసులు ప్రజల సహకారంతోనే సమర్థవంతంగా పనిచేయగలుగుతారని అన్నారు.



# ఘనంగా పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం



కోదాడ,మే 17 (నిజం చెపుతాం) కోదాడ పట్టణంలోని చైతన్య భారతి విద్యాలయంకు చెందిన 1997- 1998 కి చెందిన 10వ తరగతి పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం కార్యక్రమాన్ని కోదాడ పట్టణంలోని విశ్రాంత ఉద్యోగుల భవన సమీపంలోని ఫంక్షన్ హాల్ లో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పూర్వంలో తమకు విద్యను నేర్పిన గురువులను ఘనంగా సన్మానించి పాత జ్ఞాపకాలను నెమరు వేసుకున్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

# ఉపాధి హామీ పరిశీలన చేసినటువంటి తెలంగాణ హ్యూమన్ రైట్స్ ఫౌండేషన్ టీం...





తల్లాడ మే17(నిజం చెప్తాం) ఈరోజు ఖమ్మం జిల్లా తల్లాడ మండలం కిష్టాపురం గొల్లగూడెం గ్రామమునకు సంబంధించిన ఉపాధి హామీ పనులను పరిశీలన చేసినటువంటి హ్యూమన్ రైట్స్ ఫౌండేషన్ తెలంగాణ స్టేట్ ప్రెసిడెంట్ డాక్టర్ తేల్లూరి చిన్న ఏసు హ్యూమన్ రైట్స్ ఫౌండేషన్ ఖమ్మం జిల్లా ఇన్చార్జ్ శ్రీమతి మంగతాయి హ్యూమన్ రైట్స్ ఫౌండేషన్ ఖమ్మం జిల్లా కన్వీనర్ శీలం లక్ష్మి తదితరులు పాల్గొని ఈ యొక్క ఉపాధి హామీ పనులను పరిశీలన చేసి ఉపాధి హామీ పనులను చేసేవారిని పని విషయంలో తగిన జాగ్రత్తలు తీసుకోవాలి ఎండాకాలం చేత టయానికి పంపించే విధంగా పనిచేయించాలి ఉపాధి హామీ పని చేసే వారికి వాటర్ ఫాస్టెస్ట్ బాక్స్ టెన్ టు చిన్న పిల్లల పాటలు ఆట వస్తువులు మరియు వారికి సరైన టయానికి డబ్బులు అందే విధంగా ఫీల్డ్ అసిస్టెంట్ సహకరించాలి అలా కూలీలకు సరి అయిన టయానికి ఏమి అయినా అందరి యెడల పై అధికారులకు తెలియజేసే విధంగా పని చేయాలి అని తెలియజేయడం జరిగినది ఇట్లు హ్యూమన్ రైట్స్ ఫౌండేషన్ తెలంగాణ స్టేట్ ఖమ్మం జిల్లా

# మంచినీటి సరఫరా లో నివారించేటకు కాల్వ పరిశుభ్రత కై చర్యలు చేపట్టండి

**-సి.పి.ఐ.ఎం.ఎల్.ల్మాస్ లైన్ డిమాండ్**

భద్రాచలం మే 17 (నిజం చెబుతాం న్యూస్) భద్రాద్రి కొత్తగూడెం జిల్లా: భద్రాచలం పట్టణంలో అశోక్ నగర్ కాలనీ లో సరఫరా అవుతున్న మంచినీటిలో మురుగు వాసనతో కూడిన నీరు సరఫరా అవుతుంది. ఇది అనారోగ్యం కలిగించే అవకాశం ఉంది కనుక సంబంధితఅధికారులు భగీరథ గ్రామపంచాయతీ వారు సమస్యను పరిశీలించి పరిష్కరించాలని ముఖ్యంగా పైపుల లీకేజీలు పరిష్కరించాలని కాలువల్లో ఉన్న మురుగు తొలగించాలని సి.పి.ఐ.ఎం.ఎల్ మాస్ లైన్ ,ప్రగతిశీల మహిళా సంఘం డిమాండ్ చేస్తున్నది. ఈ విషయంపై గ్రామపంచాయతీ ఈవో కి వినతిపత్రం అందజేయడం జరిగింది అనంతరం సమస్యపై స్పందిస్తూ సమస్యను పరిష్కారం చేస్తానని హామీ ఇచ్చారు లేనియెడల ఆందోళన చేపడతామని ప్రభుత్వాన్ని అధికారులు



హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిపిఎంఎల్ మాస్ లైన్ డివిజన్ నాయకులు సాయి,శివ,పి.ఓ డబ్ల్యూ. నాయకులుకుమారి,షకీరా,శారద ,ఉమాదేవి,సత్యవతి ఇతరులు పాల్గొన్నారు.

# చిన్నరాయిగూడెంలో అడ్ హాక్ కమిటీని ఎన్నుకున్న డి సి ఓ అధికారులు





**- సమ్మక్క సారక్క ఇసుక ట్రైబల్ సొసైటీ చిన్నరాయిగూడెం**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి: మే 17(నిజం చెపుతాం) భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మణుగూరు మండలం చిన్నరాయిగూడెం గ్రామంలో డి సి ఓ కార్యాలయం నుండి డి.రాజు అసిస్టెంట్ రిజిస్టార్, ఎ ఎస్ ఆర్ హనుమాన్ సీనియర్ ఇన్స్పెక్టర్ పర్యవేక్షణలో సొసైటీ సభ్యుల మధ్య అడ్ హాక్ కమిటీని ఎన్నుకోవడం జరిగింది.ఈ కమిటీలో 154 మంది సొసైటీ సభ్యుల నుండి సమ్మక్క సారక్క ఇసుక ట్రైబల్ సొసైటీ బైలా ప్రకారం ముగ్గురు కమిటీ సభ్యులుగా ఎన్నుకోబడాలి కానీ రెండు వర్గాల నుండి నలుగురు పోటీకి రావడంతో ఎన్నిక అనివార్యమైంది. ముగ్గురు సభ్యులకి 109 మంది ఏకగ్రీవంగా,ఒక సభ్యురాలికి ఏ విధమైన మద్దతు లభించకపోవడంతో సొసైటీ సభ్యులు ప్రతిపాదించిన ఆ ముగ్గురిని అధికారులు ఏకగ్రీవంగా అడ్ హాక్ కమిటీ సభ్యులుగా సొసైటీ సభ్యుల మధ్యలో సంతకాల సేకరణతో తీర్మానించారు. పూర్తిగా పారదర్శకంగా జరిగిన ఈ ఎన్నిక వీడియో కెమేరా పర్యవేక్షణలో రికార్డు చేయబడింది. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా ఎస్సై మనీషా తన సిబ్బందితో బందోబస్తు ఏర్పాటు చేశారు.ఏదైనా విషయంపై రిపోర్టు కోరుతూ కొంతమంది అధికారులతో ఏర్పాటు చేసే ప్యానెల్నే అడ్ హాక్ కమిటీ అంటారు. ఏదైనా అంశంపై తుది రిపోర్టు సమర్పించడంతో అడ్ హక్ కమిటీ పని పూర్తవుతుంది. అంటే తాత్కాలిక కమిటీ అని అర్థం చేసుకోవాలి. ఈ కమిటీ సమ్మక్క సారక్క ఇసుక ట్రైబల్ సొసైటీ బైలా ప్రకారం నెల రోజులు ఉంటుంది. ఈ నెల రోజుల్లోపు ఈ ముగ్గురు సభ్యులు ఎలక్షన్ పెట్టి పూర్తి సొసైటీ సభ్యులను ఎన్నుకుంటారు అని అధికారులు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సొసైటీ సభ్యులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# సిటీ స్టైల్ జిమ్ క్రీడాకారుడు మోడెం వంశీని అభినందించిన భద్రాచలం ప్రధమ శ్రేణి న్యాయమూర్తి శివ నాయక్

భద్రాచలం మే 17 ( నిజం చెబుతాం న్యూస్) భద్రాద్రి కొత్తగూడెం జిల్లా:భద్రాచలం సిటీ స్టైల్ జిమ్ కోచ్ జివి రామిరెడ్డి మే 5 నుంచి 12 వరకు ఉత్తరాఖండ్ లోని డెహ్రాడూన్ లో జరిగిన ఏషియన్ పవర్ లిఫ్టింగ్ పోటీలలో బంగారుపతకాలుసాధించినందుకు భద్రాచలం సిటీ స్టైల్ జిమ్ కు చెందిన క్రీడాకారుడు మోడెం వంశిని భద్రాచలం ప్రధమ శ్రేణి న్యాయమూర్తి శివ నాయక్ అభినందించడం జరిగింది. ఈ సందర్భంగా న్యాయమూర్తి మాట్లాడుతూ అంతర్జాతీయ స్థాయి పవర్ లిఫ్టింగ్ పోటీలలో బంగారు పతకాలు సాధించి భారతదేశము యొక్క ఖ్యాతిని వినువీధులలో, ప్రకాశింప చేసిన, ఆదివాసి జాతి రత్నం, మోడెం వంశీని అభినందించడం జరిగింది. అంతేకాకుండా మారుమూల ఏజెన్సీ ప్రాంతం నుంచి ఒక ఆదివాసి గిరిజన యువకుడు ఇంటర్నేషనల్ స్థాయిలో బంగారు పతకాలు సాధించడం భద్రాచలం డివిజనకే గర్వకారణం అని ఈ సందర్భంగా పేర్కొన్నారు. అంతేకాకుండా ఇది యువతకు స్ఫూర్తినిచ్చే గొప్ప విషయం అని కూడా తెలిపారు.తను కుడా ఒకప్పుడు కరాటే లో బ్లాక్ బెల్ట్ సాధించాను అని చెప్పి, తన తమ్ముడు కూడా జూడో లో స్టేట్ గోల్డ్ మెడల్ సాధించిన విషయం గుర్తు చేశారు.అప్పట్లో మాకు ఎలాంటి సహాయ సహకారాలు అందక క్రీడలను విడిచిపెట్టాము



అని గతం తెలియ చేశారు.కానీ మోడెం వంశీ కి భద్రాద్రి పవర్ లిఫ్టింగ్ అసోసియేషన్ సభ్యులు వెన్నంటి ఉండి తనను ఈ స్థాయికి తీసుకుని వచ్చినందుకు సభ్యులను ప్రత్యేకంగా కొనియాడారు.ఈ కార్యక్రమంలో భద్రాచలం సిటీ స్టైల్ జిమ్ కోచ్ జీవి రామిరెడ్డి, వైద్యులు డాక్టర్ శివరామకృష్ణ ప్రసాద్, సీనియర్ న్యాయవాదులు రావి రామ్మోహన్రావు, పామరాజు తిరుమల్ రావు, సాధన పల్లి సతీష్, డిప్యూటీ రేంజర్ ఆఫీసర్ గుగులోతు శోభ నాయక్, తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా పెద్దమ్మ తల్లి జాతర...





భద్రాద్రి కొత్తగూడెం (నిజంచెపుతాం)మండల పరిధిలోని చుంచుపల్లి తండా లో పెద్దమ్మ తల్లి జాతర ను శనివారం ఘనంగా నిర్వహించారు. రెండు సంవత్సరాలకు ఒకసారి జరిగే ఈ జాతర సందర్భంగా అక్కడ పూజారులు అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. జాతర సందర్భంగా అడవి నుండి పెద్దగుట్ట నుండి సర్వల్ కర్రలను తీసుకొస్తారు. ఈ కర్రలు తేవడానికి రెండు రోజులుగా కమిటీ సభ్యులు ప్రత్యేక కార్యచరణ రూపొందిస్తారు. సాయంత్రము ఈ సర్వేలను తీసుకువచ్చి గుడి చుట్టూ మూడు ప్రదర్శనలు నిర్వహిస్తారు. ఈ ఊరేగింపులో అనేకమంది యువకులు గ్రామస్తులు భారీగా పాల్గొంటారు. ఈ జాతరలు ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఊరేగింపు అనంతరం ఆ కర్రలను కనులను నరికి మొక్కలు చేసి ఆదివారం ఉదయం తెల్లారి జామున. హెూమ గుండము నిర్మిస్తారు. అమ్మవారికి మేకపోతులు కోళ్లను బలిస్తారు.

# 200 రోజులు ఉపాధి పనులు కల్పించాలి...





**- ఉపాధి కార్మికులకు రోజు కూలి రూ"600/- ఇవ్వాలి**

**- అర్హులైన వారందరికీ ఆత్మీయ భరోసా రూ"12,000/-ఇవ్వాలి**

**- వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు గడ్డం స్వామి...**

**- వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా నాయకులు బత్తుల వెంకటేశ్వర్లు**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి మే 17 (నిజం చెపుతాం) భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బూర్గంపాడు మండలం సారపాక గ్రామపంచాయతీ 200 రోజులు ఉపాధి పనులు కల్పించాలని, ఉపాధి కూలీలకు రోజు కూలి 600 రూపాయలు ఇవ్వాలని, అర్హులైన కూలీలందరకు ఆత్మీయ భరోసా 12వేల రూపాయలు అందివ్వాలని వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు గడ్డం స్వామి డిమాండ్ చేశారు.వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో బూర్గం పహాడ్ మండలంలో సారపాక గ్రామపంచాయతీ పరిధిలోని ఉపాధి పని ప్రదేశాల పర్యటన చేయడం జరిగింది. ఈ సందర్భంగా వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా నాయకులు బత్తుల వెంకటేశ్వర్లు అధ్యక్షతన జరిగిన ఉపాధి కూలీల సభలలో ఆయన మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం కాదని చట్టమని దాన్ని కాపాడుకోవాల్సిన బాధ్యత, అమలు చేసుకోవాల్సిన బాధ్యత మన పైనే ఉన్నదని అన్నారు. కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం ఉపాధి హామీ చట్టానికి నిధులు కోత పెడుతూ నిర్వీర్యం చేసేందుకు ప్రయత్నిస్తుందని విమర్శించారు. ఉపాధి హామీ చట్టం ఎవరి దయాదాక్షణ్యాల వల్ల రాలేదని యూపీఏ ప్రభుత్వంపై ఆనాడు సిపిఎం వామపక్షాలు ఒత్తిడితో పాటు దేశవ్యాప్తంగా వ్యవసాయ కార్మికులు వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన పోరాట ఫలితంగా సాధించుకున్నదని అన్నారు. ఈ చట్టాన్ని కాపాడుకోవాల్సిన బాధ్యత మనందరి మీద ఉందని అన్నారు.. రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన ఆత్మీయ భరోసా రూ"12000/- లు అర్హులైన వ్యవసాయ కార్మికులందరికీ భూమి లేని కుటుంబాలకు అందరికీ ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఆత్మీయ భరోసా పేర్లు ప్రకటించినప్పటికీ నేటికీ అవి వారికి అందలేదని అన్నారు. రానున్న కాలంలో వ్యవసాయ కార్మికులు ఉపాధి కార్మికుల సమస్యలపై ఐక్యంగా ఉద్యమించాలని పిలుపునిచ్చారు.ఈ ఉపాధి సభలలో 400 మంది కార్మికులు పాల్గొన్నారు...

# చందానగర్ సిఐ సుంకర విజయ్ ని మర్యాదపూర్వకంగా కలిసిన రిపోర్టర్ శ్రీకాంత్...

శేరిలింగంపల్లి, మే 17 నిజం చెపుతాం ( శ్రీకాంత్ ) : - చందానగర్ పోలీస్ స్టేషన్ కి బదిలీ పై వచ్చి నూతనంగా పదవి బాధ్యతలు చేపట్టిన చందానగర్ సిఐ సుంకర విజయ్ కి శేరిలింగంపల్లి నిజం చెపుతాం రిపోర్టర్ శ్రీకాంత్ మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు. శాంతి భద్రతలు కాపాడడంలో పోలీసుల పాత్ర కూడా కీలకమైనదని ప్రజలు సంతోషంగా ఎటువంటి భయాందోళనలు లేకుండా జీవిస్తున్నారు అంటే అది పోలీసుల ధైర్యంతోనేనని నిరంతరం ప్రజా సేవలోనే తమ ప్రాణాలను అడ్డుపెట్టి ప్రజా సేవకే అంకితం అవుతున్న పోలీసులకు ఈ సందర్భంగా అభినందనలు తెలిపారు.



Printed, Published and Owned by KAMELLA KANTHAIAH Printed at CHAITHANYA PUBLICATIONS, H.No. 1-132,Sai Baba Theatre Road, Huzurnagar, Dist:Suryapet-508204, Telangana., and Published at H.No. 2-166,Yepala Singaram (V), Huzurnagar (M), Suryapet-508204,Telangana. Editor: KAMELLA KANTHAIAH. RNI. No:TELTEL/2022/83478. Cell:9848581888. Email Id: varshaspurthi@gmail.com.

# గోపినగర్లో మినీ ఫంక్షనహాల్ ప్రారంభించాలి

**- ఆరంభ టౌన్షిప్ లో గ్రౌండు వేలంపాట మానుకోవాలి. మారబోయిన రవి యాదవ్.**



శేరిలింగంపల్లి, మే 17 నిజం చెపుతాం ( శ్రీకాంత్ ) : - శేరిలింగంపల్లి నియోజకవర్గం గోపినగర్ కాలనీ లో ఉన్న బీ సి హాస్టల్ పక్కన ఉన్న కాళీ స్థలం %ూ/అశీ% : 64/1 ప్రభుత్వ స్థలని కొంతమంది కబ్జా చేయడానికి చుస్తునారు. కాబట్టి ఇపుడు ఉన్న కార్పొరేటర్ మినీ ఫంక్షన్ హాల్ కట్టిస్తాము అని మాట ఇచ్చారు,ఇప్పటివరకు మినీ ఫంక్షన్ హాల్ ఊసే లేదు. మా బీ అర్ ఎస్ పార్టీ కుటుంబ సభ్యులు కోరేది ఒక్కటే మీరు ఇచ్చిన మాట ప్రకారం ఫంక్షన్ హాల్ పనులు వెంటనే ప్రారంభించాలి లేదా మేము నిరాహార దిక్ష చేస్తాము అని ప్రభుత్వనికి చెప్పడం జరిగింది. తదుపరి ఆరంభ టౌన్షిప్ లో ఉన్న కాళీ స్థలని వేలంపాట వేస్తున్నారు అని మా దృష్టికి వచ్చింది. మేము చెప్పేది ఒకటే దేశానికి యువత వెన్నుముక అని అంటారు. యువతని అన్ని రంగాల్లో ప్రోత్సహించాలి,ఇక్కడ ఉన్న కాళీ స్థలం లో పొద్దున లేవగానే పెద్దలు వృద్దులు, వాకింగ్ చేస్తారు, చిన్న పిల్లల నుండి పేదల దాకా ఇది అందరికి ఉపయోగ పడే స్థలం కాబట్టి కొంచం ప్రభుత్వం దీనిని పట్టించుకుని దయచేసి ఈ స్థలం ని వేలంపాట పనులు మానుకోవాలి. ఇంకొకటి కాళీ స్థలం లో గుంత తీసిపెట్టారు అనుకోకుండా ఎవరైనా దానిలో పడి ఏమైనా జరుగుతే ప్రభుత్వమే బాధ్యత వహించాలి.ఇక్కడ శనివారం,ఆదివారం రోజున సుమారు 70 నుండి 100 పిల్లలు దాకా ఆటలు ఆడుకునే గ్రౌండ్ దాని కమర్షియల్ చేయకండి అని ప్రభుత్వం ని కోరుతున్నాము. వేరే పార్టీ పెద్దలు కూడా దీని గురించి ఆలోచించి పెద్దమనసుతో ఈ స్థలాన్ని నలుగురికి ఉపయోగపడేలా చూడాలని ప్రభుత్వానికి అభ్యర్థన చేస్తున్నాము. ఈ కార్యక్రమంలో కే ఎన్. రాములు, శ్రీకాంత్ యాదవ్, బుయ్య మల్లేష్ గౌడ్,గడ్డం శ్రీనివాస్, స్వామినాథన్, ప్రభాకర్ గౌడ్, గంగాధర్ గౌడ్, మొన్న, కొండకల శ్రీనివాస్,శంకర్, కృష్ణ, శివాజీ, సాయి నందన్ ముదిరాజ్, మారోజు పవన్, శంకర్ తదితరులు పాలుగోన్నారు.

# గెటాక్స్ న్యాచురల్ ఐస్ క్రీమ్ షాప్ ను ప్రారంభించిన శివకుమార్



శేరిలింగంపల్లి, మే 17 నిజం చెపుతాం ( శ్రీకాంత్ ) : - శ్రీరాంనగర్ కాలనీ ఎ బ్లాక్ లో కొత్తగా గెటాక్స్ న్యాచురల్ ఐస్ క్రీమ్ కొండాపూర్ బ్రాంచ్ షాప్ ను శనివారం రోజు శ్రీరాంనగర్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో శ్రీరాంనగర్ కాలనీ ప్రెసిడెంట్ కె.శివకుమార్ చేతులమీద ఐస్ క్రీమ్ షాప్ ను ప్రారంభించడం జరిగింది. ఈ కార్యక్రమంలో అసోసియేషన్ జెనరల్ సెక్రటరీ టి.వి రమణ, ఎం. ప్రసాద్ రావు, కె.శ్రీనివాస్, డాక్టర్ మల్లేష్ , ఆకుల సోమయ్య, జాయింట్ సెక్రటరీ జె.నర్సింహారెడ్డి, చంద్రమౌళి, బి.రామకోటయ్య, పి. ఈశ్వరయ్య, బి.సి సంఘం శేరిలింగంపల్లి అధ్యక్షులు వల్లెపు మాధవరావు లు గెటాక్స్ న్యాచురల్ ఐస్ క్రీమ్ షాప్ యాజమాన్యం పి. వంశీ నాయుడు, వి.రాహుల్ వి. ప్రియాంక జయశ్రీ , పి. వెంకట్రావు లకు శుభాకాంక్షలు తెలుపుతూ వారు అభివృద్ధి చెందుతు ఇంకా మరిన్ని బ్రాంచిలుగా విరాజిల్లి వృద్ధి చెందాలని ఆశీస్సులను అందించడం జరిగింది.

# ఆపరేషన్ సింధూర్ విజయ యాత్ర...



శేరిలింగంపల్లి, మే 17 నిజం చెపుతాం (:శ్రీకాంత్ ) : - ఆపరేషన్ సిందూర్ విజయం నేపథ్యంలో ప్రధాని నరేంద్ర మోడీ పిలుపు మేరకు శనివారం రోజు మాదాపూర్ డివిజన్ పరిధిలో కంటెస్టెడ్ కార్పొరేటర్ గంగల రాధాకృష్ణ యాదవ్ ఆధ్వర్యంలో భారీ తిరంగా ర్యాలీ నిర్వహించారు.భారత సైన్యానికి మద్దతుగ తెలుగు రాష్ట్రాల ప్రజల గౌరవాన్ని వ్యక్త పరిచేలా,బీజేపీ మరియు ఇతర పార్టీ నేతలు కలిసి పాల్గొనే ఈ తిరంగ యాత్ర మాదాపూర్ న్యాక్ గ్రౌండ్స్ గేట్ వద్దనుంచి జాతీయ జెండాలు చేతపట్టి ఈ విజయోస్తవ యాత్ర దేశ భక్తి నినాదాల హోరుతో భారత సైనికులకు మద్దతుగా మెటల్ చార్మినార్ వరకు నిర్వహి%శీ%చారు.అనంతరం ర్యాలీ లో పాల్గొన్న వారందరు ట్యాంక్ బండ్ చేరుకొని ఈ యాత్ర ని ముగించినట్లు బీజేపీ నేతలు తెలిపారు. పహల్గామ్ ఉగ్రదాడికి ప్రతిస్పందనగా భారత సైన్యం చేపట్టిన ఆపరేషన్ సిందూర్ విజయాన్ని పురస్కరించుకుని జరుగుతున్న ఈ ర్యాలీ, జాతీయతా స్ఫూర్తిని బలపరిచే కార్యక్రమంగా నిలవనుందని రాధాకృష్ణ యాదవ్ అభిప్రాయాన్ని వ్యక్తపరుస్తూ దేశ స్ఫూర్తిని మనలో కలిగించే ఈ తిరంగ యాత్ర తన అధ్యక్షతన నిర్వహించి దేశం పట్ల తనకున్న ప్రేమ ను భక్తి ని చాటుకునే అవకాశం దొరకడం అదృష్టం గా భావిస్తునని తెలిపాడు. ఈ కార్యక్రమం లో వేణుగోపాల్ రెడ్డి ,శివ యాదవ్ ,ఆనంద్ ,సుమన్ నాయక్ ,శీను నాయక్ ,కృష్ణ గౌడ్ ,వి నరసింహ యాదవ్, కురుమయ్య ,పవన్, బాలు నాయక్ ,జయదేవ్ తివారి, నరేష్ రెడ్డి, జగన్ యాదవ్, సూర్యవంశం ,లింగస్వామి ,మల్లీ యాదవ్, మరియు స్థానిక కాలనీవాసులు పాల్గొన్నారు.

# మాడ్గుల మండల ఆదివాసి ఉపాధ్యక్షుడిగా రఘునాయక్ నియమాపకం



మాడ్గుల మే 17 (నిజం చెపుతాం):మాడ్గుల మండల (గిరిజన)ఆదివాసి ఉపాధ్యక్షుడిగా రాత్లావత్ రఘు నాయక్ కు కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి ఆదేశాలతో పిసిసి కార్యదర్శి సూదిని రామిరెడ్డి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బట్టు కిషన్ రెడ్డి ల సహకారంతో మండల ఆదివాసి కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మేరావత్ కిషన్ నాయక్ నూతనంగా ఎన్నికైన మండల ఉ పాధ్యక్షుడికి నియమాపక పత్రం అందజేసినట్లు ఆయన చెప్పారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి ఓం ప్రకాష్ రెడ్డి, సీనియర్ నాయకులు శ్రీనివాస్ రెడ్డి, రామ్ రెడ్డి, హనుమంత రెడ్డి, ఎన్ ఎల్ రెడ్డి, కృష్ణ, బిక్షపతి,రవీందర్,రెడ్యా, వెంకట్,సోముల,కాట్ల యాదయ్య గౌడ్,రంగారెడ్డి జిల్లా కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ ఉ పాధ్యక్షుడు గ్యార నరసింహ తదితరులు పాల్గొన్నారు.

# తిరంగా యాత్రకు వెళ్లిన బిజెపి నాయకులు...



గండిపేట్, మే 17 (నిజం చెపుతాం): ఆపరేషన్ సింధూర్ విజయోత్సవాన్ని పురస్కరించుకుని తిరంగ యాత్ర కు శనివారం సాయంత్రం రామ్ లీలా మైదానం బాపు ఘాట్ నుండి ట్యాంక్ బండ్ కు లంగర్ హౌస్ బిజెపి నాయకులు తరలి వెళ్లారు. డివిజన్ అధ్యక్షుడు దొమ్మాటి శ్రీకాంతరావు ఆధ్వర్యంలో బిజెపి నాయకులు ట్యాంక్ బండ్ జరిగిన తిరంగా యాత్రకు వెళ్లారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పాకిస్తాన్ కు భారత ప్రధాని నరేంద్ర మోడీ ఆధ్వర్యంలో గట్టిగా బుద్ధి చెప్పారని తెలిపారు. ప్రపంచ దేశాలు మద్దతు తెలిపాయని ఈ సందర్భంగా తెలియజేశారు.

# జియాగూడ శ్రీ రంగనాథ స్వామి ఆలయంలో ఈనెల 19 నుంచి 28 వరకు బ్రహ్మోత్సవాలు...





**- 22న శ్రీదేవి, భూదేవి సమేత శ్రీ రంగనాథ స్వామి కళ్యాణ మహొత్సవం...**

**- 23న శ్రీ రంగనాథ స్వామి రథోత్సవం...**

గండిపేట్, మే 17 (నిజం చెపుతాం): జియాగూడ లోని శ్రీ రంగనాథ స్వామి దేవాలయంలో ప్రతిసారి మాదిరిగానే ఈసారి కూడా స్వామివారి బ్రహ్మోత్సవాలు ఘనంగా నిర్వహిస్తున్నట్లు ఆలయ నిర్వాహకులు ఫౌండర్ ట్రస్ట్ ఎస్టీ చారి, ప్రధాన అర్చకులు శ్రీనివాస రంగనాథ చార్యులు తెలిపారు. శ్రీ రంగనాథ స్వామి దేవాలయం గత కొన్ని రోజులుగా నూతనంగా మరమ్మతులు చేపట్టారు. ఈ క్రమంలో శుక్రవారం నుంచి శ్రీ రంగనాథ స్వామి పున ప్రాణ ప్రతిష్ట కార్యక్రమం తో పాటు ఈనెల 19న శ్రీ రంగనాథ స్వామి వారి బ్రహ్మోత్సవాలు 28వ తేదీ వరకు కొనసాగుతాయని పేర్కొన్నారు. ఈనెల 20న గరుడ ప్రసాదం, 22న శ్రీదేవి, భూదేవి సమేత శ్రీ రంగనాథ స్వామి కళ్యాణ మహొత్సవం, 23వ తేదీన స్వామివారి రథోత్సవ కార్యక్రమం దేవాలయం నుంచి పురాణాపూల్ చౌరస్తా వరకు భారీ ఊరేగింపు కార్యక్రమం కొనసాగుతుందని చెప్పారు. ఈనెల 24న చక్రస్థానం, 25న లక్ష 25 వేల పుష్పాలతో శ్రీ పుష్పా యాగం అర్చన కొనసాగుతుందని, అదే రోజు సాయంత్రం మహా పూర్ణాహుతి 108 కలశాలతో స్వామివారికి అభిషేకం, 28న 1001 సహస్ర కలశం స్వామివారికి అభిషేకం తో కార్యక్రమం ముగుస్తుందని నిర్వాహకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో శేషాచార్యులు, బద్రి చారి తో పాటు స్థానిక నాయకులు, భక్తులు పాల్గొన్నారు. ఈ బ్రహ్మోత్సవాల కార్యక్రమంలో వేలాదిమంది భక్తులు స్వామివారిని దర్శించుకోవాలని వారు పిలుపునిచ్చారు.

# కవ్వాల్ టైగర్ జోన్‌లో అక్రమంగా మట్టి తరలింపు

**- పట్టించుకోని ఫారెస్ట్ అధికారులు**

**- అవినీతికి పాల్పడుతున్న అధికారులపై చర్యలు తీసుకోవాలి**

**- జన్నారం తాజా మాజీ ఎంపీటీసీ రియాజోద్దీన్**




జన్నారం, మే 17, (నిజం చెపుతాం న్యూస్): కవ్వాల్ టైగర్ జోన్ లోని కొత్తపేట శివారులో కంపార్టుమెంట్ 243 నరసింహుల గుట్ట చెరువులో అక్రమంగా ఇసుక తరలిస్తున్నారని జన్నారం మాజీ ఎంపీటీసీ మహమ్మద్ రియాజోద్దీన్ అన్నారు.శుక్రవారం రోజు ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ కొత్తపేట శివారులో గల కవ్వాల్ టైగర్ జోన్ లోని కంపార్టుమెంట్243 నరసింహుల గుట్ట వద్ద జేసిబి పెట్టి దాదాపు పది నుంచి 20 ట్రాక్టర్ల వరకు మట్టిని తరలిస్తున్నారని తెలుసుకున్న గ్రామస్థులు అక్కడికి వెళ్లి వీడియోలు తీయగా మేము అటవీశాఖ అధికారుల పర్మిషన్ తోనే మట్టిని తరలిస్తున్నట్లు వారు తెలిపారని అన్నారు.దేవాలయాల కోసం ఇండ్ల నిర్మాణం కోసం ఇసుకను తరలించినప్పుడు అక్రమంగా కేసులు బనాయించారు.మరి ఈరోజు కోర్ ఏరియాలో జేసిబి మిషన్ పెట్టి అక్కడి మట్టిని తరలించడం ఎంతవరకు సమంజసమని ప్రశ్నించారు. అక్కడి రేంజ్ అధికారి ,సెక్షన్ అధికారి ,బీట్ అధికారులు చూసి చూడనట్లుగా వ్యవహరించడంపై అటవీశాఖ పైస్థాయి అధికారులు స్పందించి విచారణ జరిపి అట్టి అధికారులపై చర్యలు తీసుకోవాలని మాజీ ఎంపీటీసీ రియాజోద్దీన్ కోరారు.

# కండక్టర్ కాలి పై నుండి వెళ్లిన బస్సు..



ఇచ్చోడ 17(నిజం చెపుతాం న్యూస్) ఇచ్చోడ మండలం లో బస్టాండ్ వద్ద ప్రమాదవస్తు బస్సు కండక్టర్ కాలిపై నుంచి బస్సు వెళ్లడం జరిగింది. దీంతో అతనికి తీవ్ర గాయాల పాలయ్యారు. బైంసా నుండి అదిలాబాద్ వెళ్తున్న ఆర్టీసీ బస్సు ఇచ్చోడ బస్టాండు సమీపంలో డ్రైవర్ వెనక్కి తీస్తుండగా. బస్సు వెనుక ఉన్న కండక్టర్ కాలుజారి కింద పడ్డాడు. అదే సమయంలో బస్సు అతని రెండు కళ్ల పై నుంచి వెళ్ళగా గాయాలయ్యాయి. గమనించిన స్థానికులు 108 లో రిమ్స్ కు తరలించారు.

# వర్షాకాలంలో ఏర్పడే వరద ముప్పును నివారించేందుకు శాశ్వత పరిష్కార చర్యలు

**- జిల్లా కలెక్టర్ అభిలాష్ అభినవ్**



ఉమ్మడి ఆదిలాబాద్ బ్యూరో మే 17 (నిజం చెపుతా%శీ%)నిర్మల్ పట్టణంలోని జిఎన్ఆర్ కాలనీలో వర్షాకాలంలో ఏర్పడే వరద ముప్పును నివారించేందుకు శాశ్వత పరిష్కార చర్యలు తీసుకుంటామని జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ తెలిపారు. శనివారం ఆమె రాష్ట్ర ప్రభుత్వ ప్రత్యేక ముఖ్య కార్యదర్శి అర్వింద్ కుమార్, విపత్తు నిర్వహణ విభాగం డిప్యూటీ కమాండెంట్ దామోదర్ సింగ్ లతో కలిసి కాలనీలో పర్యటించారు. కాలనీవాసులతో ముఖాముఖీగా మాట్లాడి వరదల వల్ల ఎదుర్కొంటున్న ఇబ్బందుల గురించి వివరంగా అధికారులు తెలుసుకున్నారు. గత కొంతకాలంగా ప్రతి ఏటా వర్షాకాలంలో తీవ్రంగా వరదలు సంభవిస్తున్నాయని, దీంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని నివాసితులు పేర్కొన్నారు.అధిక వర్షపాతం కారణంగా వరద ముప్పు తలెత్తుతుందని, పరివాహక ప్రాంతాల్లో నిర్మించిన చెక్‌డ్యామ్ వల్ల నీటి ప్రవాహం వరదనీరు కాలనిలో చేరుతుందని కలెక్టర్ తెలిపారు. చెక్‌డ్యామ్ ఎత్తు తగ్గించేందుకు అనుమతులు లభించాయని, తగిన చర్యలు తీసుకుని సమస్యను పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు.అనంతరం గతంలో సంభవించిన వరదల ఫోటో ఎగ్జిబిషన్ ద్వారా వాటి తీవ్రతను అధికారులకు వివరించారు. అంతకుముందు జిల్లా పర్యటన కు వచ్చిన ప్రత్యేక ప్రధాన కార్యదర్శి కి స్థానిక ఫారెస్ట్ గెస్ట్ హౌస్ లో కలెక్టర్ పూలమొక్క ను అందించి స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ పైజాన్ అహ్మద్, మున్సిపల్ కమిషనర్ జగదీశ్వర్ గౌడ్, తహసిల్దార్ రాజు, రెవెన్యూ, మున్సిపల్ శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# ఉపాధ్యాయులే సమాజ నిర్మాతలు: జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్.





(నిజం చెపుతాం) మే 17 తెలంగాణ పత్రికఉపాధ్యాయులే సమాజ నిర్మాణానికి మూలస్తంభాలని జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ అన్నారు. పట్టణంలోని నారాయణ ఒలంపియాడ్ పాఠశాలలో శనివారం నుంచి ప్రారంభమైన ఐదు రోజులపాటు ఉ పాధ్యాయుల శిక్షణ తరగతుల్లో ఆమె ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ప్రతి ఉపాధ్యాయుడు ఉత్తమ బోధకుడిగా ఎదిగితేనే విద్యార్థులు విజేతలుగా మారగలరన్నారు. బోధనా నైపుణ్యాలు మెరుగుపడితే పఠన, లెక్కింపు, విశ్లేషణాత్మక ఆలోచనా సామర్థ్యాలు విద్యార్థుల్లో పెరుగుతాయన్నారు. పాఠశాల దశ నుండే విద్యార్థుల్లో లక్ష్య నిర్ధారణ అలవాటు చేయాలని, మారుతున్న కాలానికి అనుగుణంగా నూతన బోధన పద్ధతులను అవలంబించాలన్నారు. ఉ పాధ్యాయులు నిరంతరం కొత్త విషయాలు నేర్చుకుంటూ విద్యార్థులకు ఉత్తమ విద్య అందించాలని సూచించారు. ఐదు రోజుల శిక్షణ తరగతులను పకడ్బందీగా నిర్వహించాలని కలెక్టర్ విద్యాశాఖ అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో డీఈఓ పి. రామారావు, విద్యాశాఖ అధికారులు వి. నర్సయ్య, లింబాద్రి, జిల్లా ఉపాధ్యాయ శిక్షణ నిపుణులు, తదితరులు పాల్గొన్నారు.

# భక్త మార్కండేయ స్వామి విగ్రహ ప్రతిష్టకు హాజరైన పరమేశ్వర్ రెడ్డి,..





మేడ్చల్ జిల్లా ప్రతినిధి / ఉప్పల్ మే 17 (నిజం చెపుతాం) ఉప్పల్ డివిజన్ లక్ష్మీనారాయణ కాలనీలోని శ్రీ అభయాంజనేయ స్వామి రామలింగేశ్వర సహిత సాయిబాబా దేవస్థానంలో శ్రీ భక్త మార్కండేయ స్వామి విగ్రహ స్థిర ప్రతిష్ట మహోత్సవం ఘనంగా జరిగింది. శనివారం జరిగిన స్వామివారి విగ్రహ ప్రతిష్ట మహోత్సవానికి ఉప్పల్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ మందుముల పరమేశ్వర్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ, కాలనీ సంక్షేమ సంఘం ప్రతినిధులతో కలిసి పరమేశ్వర్ రెడ్డి ప్రత్యేక పూజలు నిర్వహించారు. కార్యక్రమంలో లక్ష్మీనారాయణ కాలనీ అధ్యక్షులు లుకాస్ ,కాలనీ పెద్దలూ వెంకట్ రెడ్డి,నాగేశ్వర్ రావు,ఆలయ కమిటీ అధ్యక్షులు నామని నాగరాజు, గౌరవ అధ్యక్షులు పొన్న యాదగిరి ప్రధాన కార్యదర్శి బాలసుబ్రమణ్యం, ఉపాధ్యక్షులు దూబ కృష్ణ, కోశాధికారి పోచం వేణు, ఆకారపు అరుణ్ ఉపేందర్ రెడ్డి ,సత్తి రెడ్డి సందీప్ భాస్కర్,బ్రహ్మచారి శ్రీధర్ ప్రసాద్ పల్లె రవి ప్రసాద్ దుర్గా ప్రసాద్ రాజ్య గుప్తా రామ్ బ్రహ్మం, శ్రీహరి,సురేందర్ రెడ్డి మదర్ వలి పూర్ణచందర్ రెడ్డి కృష్ణ శ్రీను చారి లక్ష్మి పుష్ప ఉష ఝాన్సీ పుష్పవతితదితరులు పాల్గొన్నారు.

# కడెం పరివాహక ప్రాంతాల్లో ముంపు నివారణకు చర్యలు చేపడతాం





**- కడెం ప్రాజెక్టును పరిశీలించిన ప్రభుత్వ ప్రత్యేక ముఖ్య కార్యదర్శి అర్వింద్ కుమార్, జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్.**

నిర్మల్ జిల్లా :- ప్రతినిధిమే 17 (నిజం చెపుతాం)కడెం నది పరివాహక ప్రాంతాలు ముంపునకు గురికాకుండా అవసరమైన పటిష్ట చర్యలు చేపడతామని రాష్ట్ర ప్రభుత్వ ప్రత్యేక ముఖ్య కార్యదర్శి అర్వింద్ కుమార్ అన్నారు. శనివారం జిల్లా పర్యటనలో భాగంగా ఆయన కడెం ప్రాజెక్టును సందర్శించి, గేట్ల పనితీరు, వరద నియంత్రణ ఏర్పాట్లను సమీక్షించారు. ఈ సందర్భంగా ఎన్ డి ఆర్ ఎఫ్ డిప్యూటీ కమాండర్ దామోదర్ సింగ్, జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ తో కలిసి ప్రాజెక్టు వద్ద జరిగిన విస్తృత సమీక్షలో ప్రత్యేక కార్యదర్శి పాల్గొన్నారు. గతంలో ప్రాజెక్టులో నీటి మట్టం పెరిగిన సమయంలో గేట్లు ఎత్తే ప్రక్రియలో లోపాలు తలెత్తిన నేపథ్యంలో ప్రమాదకర పరిస్థితులు ఏర్పడినట్లు జిల్లా కలెక్టర్ వివరించారు. దీనిపై స్పందించిన అర్వింద్ కుమార్, అలాంటి పరిస్థితులు పునరావృతం కాకుండా తగిన చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. కడెం, దస్తురాబాద్ మండలాల్లో వరద ముప్పుకు గురయ్యే 10 నుంచి 12 గ్రామాల్లో మెరుగైన అలారం వ్యవస్థ ఏర్పాటు చేస్తామని తెలిపారు. వర్షాలు అధికంగా కురిసినప్పుడు వరద నీటిని సమర్థవంతంగా నియంత్రించేందుకు నీటిపారుదల శాఖ ప్రత్యేక కార్యచరణ సిద్ధం చేయాలని సూచించారు. అనంతరం ప్రాజెక్టు నిర్వహణ తీరును పరిశీలించిన ప్రత్యేక కార్యదర్శి ఇంజనీరింగ్ అధికారులకు పలు కీలక సూచనలు చేశారు. ఈ పర్యటనలో అదనపు కలెక్టర్ ఫైజాన్ అహ్మద్, ఆర్డీవో రత్న కళ్యాణి, ఎస్ ఈ రవీందర్, ఈఈ విట్టల్, తహసిల్దార్లు ప్రభాకర్, సర్వరాజ్, ఎం పి డి ఓ అరుణ, తదితరులు పాల్గొన్నారు.

# ఘట్కేసర్ గ్రామంలో బొడ్రాయి ప్రతిష్ట మహోత్సవం, ముఖ్య అతిథులు ఈటల రాజేందర్, ఏనుగు సుదర్శన్ రెడ్డి

మేడ్చల్ జిల్లా ప్రతినిధి / ఉప్పల్ మే 17 (నిజం చెపుతాం) ఘట్కేసర్ గ్రామ నాభిశీల బొడ్రాయి ప్రతిష్ట మహోత్సవ కార్యక్రమానికి ముఖ్య అతిధి గా విచ్చేసిన మల్కాజ్గిరి ఎంపీ శఈటల రాజేందర్ భారతీయ జనతా పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఏనుగు సుదర్శన్ రెడ్డి, ఈ కార్యక్రమం లో ఘట్కేసర్ మున్సిపల్ అధ్యక్షులు కొమ్మిడి మహిపాల్ రెడ్డి ముఖ్య నాయకులు, కులసంఘాల నాయకులు పాల్గొన్నారు



# గద్దర్ అవార్డ్స్ ని అడ్డుకుంటాం

**- తెలంగాణ సినిమా వేదిక (టి సి వి) హెచ్చరిక,**
**- గద్దర్ ఫిలిం అవార్డులను తెలంగాణ సినిమాలకు మాత్రమే ఇవ్వాలన్న టిసివి**
**- తెలంగాణ ఫిలిం ఛాంబర్ లో ఆంధ్ర ఫిలిం ఛాంబర్ ది ఆధిపత్యం**




మేడ్చల్ జిల్లా ప్రతినిధి / ఉప్పల్ మే 17 (నిజం చెపుతాం)గద్దర్ ఫిలిం అవార్డును తెలంగాణ సినిమాలకు ఇవ్వకపోతే అడ్డుకుంటామని తెలంగాణ సినిమా వేదిక రాష్ట్ర కమిటీ ప్రభుత్వానికి హెచ్చరించింది, చిక్కడపల్లి లో ఏర్పాటు చేసిన సమావేశంలో టిసిబి రాష్ట్ర నేతలు హెచ్చరించారు, ఈ సందర్భంగా ప్రభువును రామ్ రెడ్డి టిసిబి రాష్ట్ర గౌరవ సలహా దారుడు లారా రాష్ట్ర కన్వీనర్ మోహన్ బైరాగి కో కన్వీనర్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం ఏర్పడి 11 సంవత్సరములు గడిచిన గడుస్తున్న మన సినిమా రంగంపై ఆంధ్ర సినిమా పెద్దల ఆధిపత్యం కొనసాగుతుంది పేరుకే తెలంగాణ ఫిలిం చాంబర్ గా ఉంది ఫిలిం అవార్డులు ఆంధ్ర ఫిలిం ఛాంబర్ నిర్వహించడం సిగ్గుచేటు అని తెలంగాణ రాష్ట్ర లో చిన్న సినిమాలకు థియేటర్లు దొరకడం లేదు థియేటర్ మాఫియాను నడుస్తుంది తెలంగాణ సినిమా రంగం ఎదుర్కొంటున్న అన్ని రకాల సమస్యలను పరిష్కరించాలని గద్దర్ ఫిలిం అవార్డులు తెలంగాణ సినిమాలకు ఇవ్వకపోతే గద్దర్ ఫిలిం అవార్డు కార్యక్రమాన్ని అడ్డుకుంటామని వారు హెచ్చరించారు ఈ కార్యక్రమంలో టిసిబి నాయకులు రవి సాయి కుమార్ తదితరులు పాల్గొన్నారు


# యూత్ కాంగ్రెస్ జనగామ జిల్లా ఆధ్వర్యంలో జనగామ జిల్లా కేంద్రం చౌరస్తా లో నిరసన



జనగాం జిల్లా మే 17 (నిజాం చెపుతా%శీ):%రాహుల్ గాంధీ ని దర్భంగాలో బీహార్ పోలీసులు అంబేద్కర్ హాస్టల్లో దళిత విద్యార్థులను కలవకుండా అడ్డుకోవడం మరియు నిర్బంధల మధ్య తన కార్యక్రమాలు చేసుకోవాలని ఒక నియంతృత్వ పాలనా స్తాగిస్తు, అక్రమ కేసులు పెడుతూ ప్రజాస్వామ్యం నీ కుని చేస్తూన్నా మోడీ మరియు నితీష్ కుమార్ లకు వ్యతిరేకం గా జనగామ జిల్లా యూత్ కాంగ్రెస్ ఆధ్వర్యంలో, జిల్లా అధ్యక్షులు బోనాసి క్రాంతి కుమార్ అధ్యక్షతన జనగామ జిల్లా కేంద్రం లో నీ అంబేద్కర్ చౌరస్తా లో నిరసన తెలుపుతూ మోడీ నితీష్ కుమార్ ల చిత్రపటానికి నిప్పు పెట్టడం జరిగింది.రాహుల్ గాంధీ పైన ప్రజలలో పెరుగుతున్న ఆదరణ చూసి, ఎలాగైనా కాంగ్రెస్ పార్టీ దేశం లో లేకుండా చేయాలనే ఒక మతతత్వ బీజేపీ పార్టీ కి త్వరలోనే దేశ ప్రజలు బుద్ధి చెప్పడం ఖాయం అని దానికి ఈ కేసులు, ఎఫ్ఐఆర్ లు స్పష్టమైన సంకేతం అని యూత్ కాంగ్రెస్ నాయకులు గుర్తు చేసారు. ఈ కార్యక్రమం లో జిల్లా ప్రధాన కార్యదర్శులు సంపత్, అభినవ్, పవన్ రాజ్, జనగామా అసెంబ్లీ ఉ పాధ్యక్షులు శ్రీధర్, కార్యదర్శులు కృష్ణ గౌడ్, జనగామ మండల అధ్యక్షులు ప్రకాష్ యాదవ్, లింగాల ఘనపురం అధ్యక్షులు ఎండీ. అబ్బాస్, నర్మెట అధ్యక్షులు బుర్ర నరేశ్, రఘునాథపల్లి అధ్యక్షులు రామకృష్ణ, జిల్లా నాయకులు ఇటుకలా జాస్లిన్, పడిగిం మహేష్, మండల ఉపాధ్యక్షులు ప్రసాద్ నాయకులు లవన్, మధు, శివ, అశోక్, అభిలాష్, నాగరాజ్, నాగరాజు, రఘు, వినయ్, మాణితేజ, శేఖర్, చందు, సిద్ధూ, అబ్దుల్, వినయ్, అనిల్, రాజు తదితరులు పాల్గొన్నారు.

# ఉప్పల్ మిని శిల్పారామంలో ఆకట్టుకున్న పేరని నృత్యం




మేడ్చల్ జిల్లా ప్రతినిధి / ఉప్పల్ మే 17 (నిజం చెపుతాం)ఉప్పల్ మినీ శిల్పారామం లో సాంస్కృతిక కార్యక్రమాలలో భాగంగా శనివారం శ్రీ చంద్ర కళా నిలయం పేరిణి ఆంధ్ర నాట్యం గురువు సంతోష్ పెరుమాండ్ల వారి శిష్య బృందం చే ప్రదర్శింప చేసారు. శ్లోకం, పుష్పాంజలి, దేవి కైవారం, నారాయణతే నమో, నమో, మూషిక వాహన, ఇదిగో భద్రాద్రి , తిల్లాన, మహా గణపతిమ్, కొండలలో నెలకొన్న, సంధ్య తాండవం, ముద్దుగారే యశోద, సాహిత్య పల్లవి, దశావతరములు అంశాలను కృతిక రెడ్డి, మనోజ్ఞ, వైష్ణవి, అక్షర, ప్రవస్తి,సంజన, హరిణి, మధుప్రియ, రశ్మిత, దీక్షిత్ , అమృతవల్లి, నందిత, భువన, గ్రీష్మ శ్రీ, అమూల్య, సుహాని మొదలైన వారు %ళి%ప్రదర్శించి మెప్పించారు.

# ఉప్పల్ ప్రభుత్వ దవాఖాన ( యు పి హెచ్ సి )ను సందర్శించిన బిజెపి నాయకులు

**- సమస్యల ను అడిగి తెలుసుకున్న ఉప్పల్ డివిజన్ అధ్యక్షులు మార్నెని ఫణింద్ర**
**- వంద పడకల ఆసుపత్రి కై కేంద్ర మంత్ర కిషన్ రెడ్డిని మల్కాజిగిరి ఎంపీ ఈటెల రాజేందర్ ను కలుస్తామని హామీ**



మేడ్చల్ జిల్లా ప్రతినిధి / ఉప్పల్ మే 17 (నిజం చెపుతాం) ఉప్పల్ ప్రభుత్వ ఆసుపత్రిని అర్బన్ ప్రైమరీ హెల్త్ కేర్ సెంటర్ ను ఉప్పల్ బిజెపి అధ్యక్షులు మార్నెని ఫణీంద్ర నేతృత్వంలో డివిజన్ బిజెపి నాయకులు ఉప్పల్ యు పి హెచ్ సి సందర్శించి చీఫ్ మెడికల్ ఆఫీసర్ డాక్టర్ సౌశీల్య రాణి ని కలిసి హెల్త్ సెంటర్ లోని సౌకర్యాల గురించి అడిగి తెలుసుకున్నారు అనంతరం ఫణీంద్ర మాట్లాడుతూ ఉప్పల్ డివిజన్ జనాభా సుమారు 85000 పైచిలుకు ఉంటుందని ఇంత జనాభా గల ఉప్పల్ కు ప్రైమరీ హెల్త్ సెంటర్ సరిపోదని అన్నారు కేవలం 20 వేల జనాభాకు మాత్రమే సరిపోతుందని అని అన్నారు అంతేకాకుండా పేరుకు మాత్రమే బస్తీ దావకానాలు ఏమాత్రం సౌకర్యలు లేవని అన్నారు, ఇకనైనా ప్రభుత్వం బస్తీ దౌఖానాలు నిరంతర సేవలు అందేలా చూడాలని అన్నారు నేషనల్ హెల్త్ మిషన్ స్కీం కింద పేద మధ్యతరగతి కుటుంబాలకు ప్రధానమంత్రి నరేంద్ర మోడీ జీ ప్రవేశపెట్టిన ఆయుష్మాన్ భారత్ స్కీమ్ తెలంగాణ రాష్ట్రంలో ఈ రాష్ట్ర ప్రభుత్వం ఆచరణలో ఇంకా పెట్టలేదన్నారు ఉప్పల్ డివిజన్లో ఖచ్చితంగా వంద పడకల ప్రభుత్వ ఆసుపత్రి అవసరం ఉందని అవసరమైతే ఈ విషయంలో కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి ని మల్కాజ్గిరి ఎంపీ ఈటెల రాజేందర్ ను కలుస్తామని అన్నారు ఈ కార్యక్రమంలో బిజెపి సీనియర్ నాయకులు షామీర్పేట్ ధర్మారెడ్డి తీగ విఠల్ రావు ముదిరాజ్ శ్రీధర్ గుప్తా పంజాల శ్రవణ్ గౌడ్ దువ్వాళ రమేష్ తాళ్లపల్లి శ్రీనివాస్ గౌడ్ ఫకీర్ నర్సిరెడ్డి అడపు రమేష్ నామ శ్రవణ్ ఆకుల రిషికేష్ స్వామి గౌడ్ అనిల్ కుమార్ రాజు తదితరులు పాల్గొన్నారు

# నిజామాబాద్: వరి కోనుగోలుపై సమీక్షించిన పీసీసీ అధ్యక్షులు

నిజామాబాద్ జిల్లా ప్రతినిధి, మే 17 (నిజం చెపుతాం):- నిజామాబాద్ కలెక్టరేట్ లో వరి కొనుగోలు పై కలెక్టర్, డీఎం సివిల్ సప్లై అధికారులు, జిల్లా సీపీ సాయి చైతన్య, మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ దిలీప్ కుమార్, వివిధ రైస్ మిల్లుల యజమానులు, సంబంధిత అధికారులతో ఎమ్మెల్సీ మహేష్ కుమార్ గౌడ్ శనివారం సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమీక్షలో వరి కొనుగోలులో జరుగుతున్న జాప్యం, లారీల కొరత, హమాలీల కొరత, రైస్ మిల్లు వద్ద ధాన్యం ఖాళీ వంటి పలు అంశాలపై సుదీర్ఘ చర్చ జరిపారు.



# వడ్ల లారీ బోల్తా...

నిజామాబాద్ జిల్లా ప్రతినిధి, మే 17 (నిజం చెపుతాం):– నిజామాబాద్ బైపాస్ రోడ్డు వద్ద వడ్లు తరలిస్తున్న లారీ బోల్తా పడింది. కాలూర్ వైపు వెళ్తున్న ధాన్యం లారీ శనివారం సాయంత్రం కలెక్టర్ కార్యాలయం సమీపంలో బోల్తా పడింది. ముందు ఉన్న బైక్ను ఓవర్ టేక్ చేస్తున్న సమయంలో లారీ బోల్తా పడిందని ప్రత్యక్ష సాక్షులు తెలిపారు. డ్రైవర్కు స్వల్ప గాయాలయ్యాయి. పోలీసులు విచారణ చేస్తున్నారు.



# 'అధిక రక్తపోటు నియంత్రణకు జాగ్రత్తుల తీసుకోవాలి'

నిజామాబాద్ జిల్లా ప్రతినిధి, మే 17 (నిజం చెపుతాం):–ప్రపంచ అధిక రక్తపోటు నియంత్రణ దినోత్సవం సందర్భంగా జిల్లా వైద్య ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో అర్సపల్లి పట్టణ ఆరోగ్య కేంద్రం పరిధిలో అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఇన్చార్జి డీఎంహెచ్ డాక్టర్ తుకారం రాథోడ్ ప్రజలకు పలు సూచనలు చేశారు. ప్రతి ఒక్కరూ అధిక రక్తపోటుకు గురికాకుండా జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. ఉప్పు వాడకాన్ని తగ్గించాలని సూచించారు.



# బి ఆర్ ఎస్ లో మూడు ముక్కలాట: టీపీసీసీ చీఫ్

నిజామాబాద్ జిల్లా ప్రతినిధి, మే 17 (నిజం చెపుతాం):– బీఆర్ఎస్లో కవిత, కేటీఆర్, హరీశ్రావు పోరుతో మూడు ముక్కలాట నడుస్తోందని టీపీసీసీ చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్ విమర్శించారు. మూడు ముక్కలాట పోరు తాళలేక కేసీఆర్ ఫాం హౌసు పరిమితమయ్యాడని విమర్శించారు. శనివారం నిజామాబాద్లో మీడియా ప్రతినిధులతో మాట్లాడారు. వచ్చే ఎన్నికల నాటికి తెలంగాణ రాజకీయ ముఖ చిత్రంలో బీఆర్ఎస్ కనుమరుగవుతుందన్నారు. బీజేపీ మతం పేరుతో రెచ్చగొట్టి లబ్ధిపొందాలని చూస్తోందని ఆరోపించారు.



# బండారి రాజిరెడ్డి బాటలో నడుస్తా

### - ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి




మేడ్చల్ జిల్లా ప్రతినిధి / ఉప్పల్ మే 17 (నిజం చెపుతాం) నిబద్ధత కలిగిన నాయకుడు తన సోదరుడు ఉప్పల్ మాజీ ఎమ్మెల్యే బండారి రాజిరెడ్డి ని కోల్పోవడం బాధాకరం అని ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి అన్నారు. శనివారం రామంతాపూర్ డివిజన్ పరిధిలోని గాంధీ విగ్రహం వద్ద గాంధీ నగర్ లో వివిధ పార్టీల నాయకులు కుల సంఘాల నేతల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన దివంగత మాజీ ఎమ్మెల్యే బండారి రాజిరెడ్డి సంతాప సభ లో ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి ముఖ్య అతిథిగా హాజరై ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించడం జరిగింది. అనంతరం ఎమ్మెల్యే



బండారి లక్ష్మారెడ్డి మాట్లాడుతూ తన సోదరుడు దివంగత నేత బండారి రాజిరెడ్డి ఆశయ సాధన కోసం అందరూ కృషి చేయాలని ఆయన చూపిన మార్గంలో ముందుకు సాగాలని సూచించారు. ఉప్పల్ నియోజకవర్గ అభివృద్ధికి ఆయన చేసిన సేవలు మరువలేనివి అని ఆయన అన్నారు. తను కూడా తన సోదరుని బాటలో నడుస్తూ ఉప్పల్ నియోజకవర్గ అభివృద్ధికి అన్ని విధాలుగా కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో బి ఆర్ ఎస్ పార్టీ నాయకులు కాంగ్రెస్ పార్టీనేతలు రాజిరెడ్డి అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

# నిజామాబాద్: టీపీసీసీ అధ్యక్షులు మహేష్ గౌడ్ దంపతుల పూజలు

నిజామాబాద్ జిల్లా ప్రతినిధి, మే 17 (నిజం చెపుతాం):– నిజామాబాద్ నగరంలోని పోచమ్మగుడి గోల్ హనుమాన్ ఆలయాల్లో పీసీసీ చీఫ్ బొమ్మ మహేశ్ కుమార్ గౌడ్ దంపతులు శనివారం పూజలు నిర్వహించారు. వారి పెళ్లిరోజు సందర్భంగా దేవతామూర్తులను దర్శించుకుని, ప్రత్యేక పూజలు చేశారు. వారితో పలువురు కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.



# నిజామాబాద్: టీపీసీసీ అధ్యక్షునికి పెళ్లిరోజు శుభాకాంక్షలు తెలిపిన నేతలు

నిజామాబాద్ జిల్లా ప్రతినిధి, మే 17 (నిజం చెపుతాం):– నిజామాబాద్ నగరంలోని టీపీసీసీ ప్రెసిడెంట్ మహేష్ కుమార్ గౌడ్ దంపతుల పెళ్లిరోజు సందర్భంగా నగరంలోని మహాలక్ష్మి కాలనీలోని వారి స్వగృహంలో కలిసి వారికి పెళ్లిరోజు శుభాకాంక్షలు ఆర్మూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్ ఛార్జ్ ప్రొద్దుటూరి వినయ్ కుమార్ రెడ్డి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో నిజామాబాద్ జిల్లా మాజీ గ్రంథాలయ చైర్మన్ మార చంద్ర మోహన్, తదితర నాయకులు పాల్గొన్నారు.



# విద్యుత్ తీగలు తెగిపడి పాడి గేదెలు మృతి

జయశంకర్ భూపాలపల్లి (నిజం చెపుతాం) మే 17: భూపాలపల్లి మున్సిపాలిటీ పరిధిలోని భాస్కర్ గడ్డ వద్ద పంట పొలాల్లో దారుణం చోటుచేసుకుంది. పంట పొలాల్లో 11 కెవి విద్యుత్ వైర్ తెగిపడి కొడారి ఓదెలు, బోయిని రమేష్ కు చెందిన ఐదు పాడి గేదెలు అక్కడికక్కడే మృతి చెందాయి. దీంతో



బాధితులు బోరున విలపిస్తున్నారు. మృతి చెందిన గేదెల విలువ ఐదు లక్షల రూపాయలు ఉంటుందని, ప్రభుత్వం విద్యుత్ శాఖ అధికారులు చనిపోయిన గేదెలకు నష్టపరిహారం చెల్లించి ఆదుకోవాలని, గేదెలే జీవనోపాధిగా జీవిస్తున్న తమ కుటుంబాలను ప్రభుత్వం ఆదుకోవాలని బాధితులు తెలిపారు.

# రాజీవ్ యువ వికాసంలో సిబిల్ స్కోర్ నిబంధనను తీసేయాయ్యాలి

### - టీజీఎస్, జిల్లా కార్యదర్శి భూక్య హరినాయక్ డిమాండ్.

గార్ల మే 17, నిజం న్యూస్:– రాజీవ్ యువ వికాస పథకంలో సిబిల్ స్కోర్ నిబంధనను ఎత్తివేయాలని గిరిజన సంఘం జిల్లా కార్యదర్శి భూక్య హరినాయక్ డిమాండ్ చేశారు. గార్ల మండల ఎంపీడీవో మంగమ్మ కు తెలంగాణ గిరిజన సంఘము (టీజీఎస్) ఆధ్వర్యంలో మెమోరాండం శనివారం నాడు ఇచ్చారు. ఈ సందర్భంగా హరినాయక్ పాల్గొని మాట్లాడుతూ నిరుద్యోగ యువత యువకులు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు లేక అనేక విధాలుగా మానసిక క్షోభకు గురవుతున్న సందర్భంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రాజీవ్ యువ వికాస పథకాన్ని ప్రారంభించి నిరుద్యోగ యువతీ యువకులకు 4 లక్షలలో సబ్సిడీపై రుణం ఇవ్వాలని నిర్ణయించడం అభినందనీయమన్నారు. సిబిల్ స్కోర్ నిబంధన పెట్టడం వల్ల 80 శాతంగా ఉన్న ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ నిరుద్యోగ యువతీ యువకుల ఉపాధి అవకాశాలను దెబ్బతీసే విధంగా రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించడం బాధాకరమన్నారు. రాజీవ్ యువ వికాస పథకంలో అవినీతి అక్రమాలకు రాజకీయ జోక్యానికి తావు



లేకుండా పారదర్శకతతో వ్యవహరిస్తూ అర్హులైన నిరుద్యోగ యువతీ యువకులకు రుణాలు మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వం దీనిపై స్పష్టమైన ప్రకటన చేస్తూ సిబిల్ స్కోర్ నిబంధనను ఎత్తివేసి నిరుద్యోగ యువతీ యువకులకు రుణాలు మంజూరు చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో గిరిజన సంఘం మండల నాయకులు భూక్యా పుల్సింగ్, రునువాల్ రాజేష్, రమేష్, శ్రీను తదితరులు పాల్గొన్నారు.

# పసుపులేటి నరేష్ కు గ్రామ మండల కాంగ్రెస్ నాయకుల నివాళులు

గార్ల, మే 17, నిజం న్యూస్: – గార్ల మండలం పాత పోచారం గ్రామంలో ఇటీవల, ఆత్మహత్య చేసుకున్న పసుపు లేటి నరేష్ కుటుంబాన్ని పరామర్శించి, నివాళులర్పించి, మృతుడి చిత్రపటానికి పూలమాలలు వేసినారు. అనంతరం కుటుంబీకులను బంధువులను పరామర్శించి ఎల్లవేళలా కుటుంబానికి అండగా ఉంటామని గార్ల మండల కాంగ్రెస్ నాయకులు, గార్ల సొసైటీ చైర్మన్ వడ్లమూడి దుర్గా ప్రసాద్, తెలిపారు. దుర్గాప్రసాద్ తో పాటు జిల్లా కాంగ్రెస్ నాయకులు భూక్య నాగేశ్వరరావు, పాత, కొత్త, పోచారం గ్రామ కాంగ్రెస్ నాయకులు మన్నెపల్లి సైదయ్య వెంకయ్య, లింగాల నాగేశ్వరరావు, జీవన్, తదితరులు పాల్గొన్నారు.



# ధాన్యం కొనుగోలు కేంద్రాలను సందర్శించిన జిల్లా కలెక్టర్

మహబూబాబాద్ మే 17 టౌన్ రిపోర్టర్ (నిజం చెప్తా న్యూస్) ధాన్యం కొనుగోలు, రవాణా చేయు సందర్భంలో అధికారులు అప్రమత్తంగా ఉండాలి ప్రభుత్వం సూచించిన ప్రకారం రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా ధాన్యం కొనుగోలు నిర్వహించాలి శనివారం జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్ నెల్లికుదురు మండలంలోని నెల్లికుదురు, మదనతుర్తి, ఎర్రబెల్లిగూడెం వద్ద కొనుగోలు కేంద్రాలను సందర్శించారు ఈ సందర్భంగా కలెక్టర్ ధాన్యం కొనుగోలు కేంద్రాలలో నిర్వహిస్తున్న రిజిష్టర్ లను పరిశీలించారు. కొనుగోలు కేంద్రానికి వచ్చిన ధాన్యాన్ని వెంట వెంటనే మిల్లులకు తరలించాలని, కొనుగోలు కేంద్రాలలో సరిపడా గన్ని బ్యాగులు, టార్పాలిన్ లు అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని, వాతావరణ మార్పు దృష్ట్యా అకాల వర్షాలు సంభవించే అవకాశం ఉన్నందున కొనుగోలు కేంద్రాలలో ధాన్యం తడవకుండా ప్రత్యామ్నాయ ఏర్పాట్లతో సిద్ధంగా ఉండాలని సూచించారు ప్రభుత్వ సూచించిన ప్రకారం రైతుల నుండి ధాన్యంలో సేకరించడం జరుగుతుందని రైతులు ఎలాంటి ఆందోళన పడాల్సిన అవసరం లేదని అన్నారు ధాన్యం కొనుగోళ్లు, రవాణా చేయు సందర్భంలో కేంద్రాల నిర్వహకులు సంబంధిత అధికారులు, కాంట్రాక్టర్స్, ప్రతి ఒక్కరూ అప్రమత్తతతో ఉండాలన్నారు గత ఏడాదితో పోలిస్తే జిల్లాలో ఈ సంవత్సరం అధిక దిగుబడి ఉన్నందున అందుకు అనుగుణంగా కొనుగోలు కేంద్రాలు , తదితర అంశాలపై జిల్లా యంత్రాంగం తగిన చర్యలు తీసుకుందని తెలిపారు క్లస్టర్ అధికారులు, తహసిల్దార్లు సంబంధిత కేంద్రాల వద్ద ఉదయం మధ్యాహ్నం, సాయంత్రం సందర్శిస్తూ డిమాండ్ కనుగుణంగా లారీలను సిద్ధంగా ఉంచుకోవాలని సూచించారు, ఎవరైనా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే చర్యలు



తీసుకుంటామని హెచ్చరించారు, వేసవి తీవ్రత నేపథ్యంలో కేంద్రాల వద్ద త్రాగునీరు సౌకర్యం కల్పించాలని, వైద్య సౌకర్యాలు ఓ ఆర్ ఎస్, తదితర మందులను అందుబాటులో ఉంచుకోవాలని కోరారు అనంతరం ఎర్రబెల్లి గూడెం సబ్ సెంటర్ ని తనిఖీ చేశారు. సబ్ సెంటర్ లో అందుబాటులో ఉన్న సౌకర్యాలు, అక్కడ పనిచేస్తున్న సిబ్బంది పనితీరు, తనిఖీ చేసి ప్రస్తుత వేసవికాలం నేపథ్యంలో ప్రజలకు ఓఆర్ఎస్ , మందులు సిద్ధంగా ఉంచుకోవాలని ఎండ తీవ్రత వడగాలుల పై అవగాహన కల్పించాలని సూచించారు జిల్లా కేంద్రం కలెక్టరేట్ లో అదనపు కలెక్టర్ (రెవెన్యూ) కె.వీరబ్రహ్మాచారి ధాన్యం కొనుగోళ్లపై అందుబాటులో ఉంటారని ప్రత్యేక కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేసి ఈ సమస్యలు వచ్చిన వెంటనే సంప్రదించాలని ఆయన కోరారు ఈ సందర్భనలో నెల్లికుదురు మండల ప్రత్యేక అధికారి, జిల్లా ఉద్యానవన అధికారి జీనుగు మరియన్న, స్థానిక తహసిల్దార్ కె.రాజు, రైతులు తదితరులు ఉన్నారు.

# రక్త పోటు యొక్క అవగాహన సదస్సు

మహబూబాబాద్, మే.17 టౌన్ రిపోర్టర్( నిజం చెప్తా న్యూస్ )ఈ రోజు నుండి నెల రోజుల పాటు అన్ని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల లో,ఆయుష్మాన్ ఆరోగ్య మందిరాలలో, అన్ని గ్రామాలలో రక్త పోటు గురించి అవగాహన కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ రవి రాథోడ్ తెలిపారు ప్రపంచ రక్తపోటు దినోత్సవంను పురస్కరించుకొని శనివారం జిల్లా కలెక్టరేట్ లోని వైద్య ఆరోగ్యశాఖ కార్యాలయంలో నిర్వహించిన అవగాహన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ ఈ సంవత్సరం ప్రపంచఆరోగ్య సంస్థ ఈ సంవత్సరం ఇచ్చిన నినాదం “లిమీ రక్తపోటును కచ్చితంగా కొలవండి, దానిని నియంత్రించండి, ఎక్కువకాలం జీవించండి అనగా క్రమం తప్పకుండా రక్తపోటు తనిఖీల ప్రాముఖ్యత, ఆరోగ్యంపై రక్తపోటు ప్రభావం, నివారణ, గుర్తింపు, చికిత్స పాత్ర గురించి క్షేత్ర స్థాయి లో పని చేసే ఆరోగ్య శాఖ సిబ్బంది ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు. దీని కొరకై అన్నీశాఖలు, మీడియా మరియు స్వచ్ఛంద సేవా బృందాలు సమన్వయము చేసుకొని అవగాహనను ప్రోత్సహించడానికి సహకరిస్తాయని పేర్కొన్నారు. అధిక రక్తపోటుప్రభావం వలన గుండె జబ్బులు, స్ట్రోక్ మరియు మూత్రపిండాల వైఫల్యానికి ప్రధాన కారణం కావొచ్చు అన్నారు ఎన్సిడి ప్రోగ్రాం అధికారి డాక్టర్ నాగేశ్వర్ రావు మాట్లాడుతూ రక్తపోటు నియంత్రించడానికీ జీవన శైలిలో మార్పులు అనగా వాకింగ్, సైక్లింగ్, రన్నింగ్, యోగ మొదలైనవి ప్రతిరోజు చేయడం , వ్యాయామం చేయడం, అధిక బరువు ఉన్న సందర్భంలో బరువు తగ్గడం, శుద్ధి చేసిన కార్బోహైడ్రేట్లు, చక్కెరను తగ్గించడం , ఆహారంలో ఎక్కువ పొటాషియం మరియు తక్కువ సోడియం తీసుకోవడం, ప్రాసెస్



చేసిన ఆహారాన్ని నివారించడం మద్యపానానికి దూరంగా ఉండటం ధూమపానం మరియు అధిక ఒత్తిడిని తగ్గించడం మంచి ప్రశాంతమైన నిద్రను పోవడం వెల్లుల్లి లేదా వెల్లుల్లి సారం సప్లిమెంట్లను ఎక్కువగా తీసుకోవడం తగినంత ఆరోగ్యకరమైన అధిక ప్రోటీన్ ఆహారాలు తీసుకోవడం, కెఫిన్ తగ్గించడం లాంటివి చేయాలని అన్నారు ఈకార్యక్రమంలో ప్రోగ్రాం అధికారులు డాక్టర్ నాగేశ్వర్ రావు, డాక్టర్ సుధీర్ రెడ్డి డాక్టర్ లక్ష్మీనారాయణ డాక్టర్ సారంగం, డాక్టర్ విజయ్ కుమార్, డిప్యూటీ జిల్లా మాస్ మీడియా ఆఫీసర్ కొప్పు ప్రసాద్, ఆశా నోడల్ ఆఫీసర్ సక్కుబాయి, ఆరోగ్య' విద్యా బోధకులు వెంకటేశ్వర్ రాజు, పురుషోత్తం, శారద, గీత, హెచ్ఈఓ లు రామకృష్ణ, కేఎల్ఎన్ స్వామి, లోక్య ఎన్హెచ్ఎం డిపిఓ నీలోహన, నీలిమశ్వేత, అశోక్, అరుణ్,మనోహర్, సౌమిత్, రాజ్ కుమార్,వసంత, త్రివేణి, %జనూ% రవీంద్రకుమార్ తదితరులు పాల్గొన్నారు.

# అర్హులైన నిరుపేదలకు తక్షణమే డబుల్ బెడ్ రూమ్ ఇండ్లను పంచాలి



తొర్రూరు మే 17(నిజం చెప్పుతాం) మహబూబాబాద్ జిల్లా తొర్రూర్ పట్టణ కేంద్రంలో సిపిఎం ఆధ్వర్యంలో అర్హులైన నిరుపేదలతో కలిసి కేంద్రంలోని స్థానిక ఆర్డిఓ కార్యాలయం ముందు నిరసన కార్యక్రమం నిర్వహించి తదనంతరం కార్యాలయ సిబ్బందికి పేదలకు డబుల్ బెడ్ రూమ్ ఇండ్లను కేటాయించాలని వినతి పత్రాన్ని అందజేయడం జరిగింది.ఈ సందర్భంగా సిపిఎం తొర్రూర్ మండల కార్యదర్శి జిల్లా కమిటీ, సభ్యుడు మహమ్మద్ యాకూబ్ మాట్లాడుతూ గత ప్రభుత్వ హయాంలో పట్టణ కేంద్రంలోని స్థానిక దుబ్బ తండ సమీపంలో నిర్మించిన 280 డబుల్ బెడ్ రూమ్ ఇండ్లను గత ప్రభుత్వం అర్హులైన నిరుపేదలకు పంపిణీ చేయకపోవడంతో నిర్మించిన డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు అసాంఘిక కార్యక్రమాలకు, మందు బాబులకు అడ్డగా మారిందని తెలుపుతూ డబల్ బెడ్ రూమ్ ఇండ్లు నిరుపయోగకరంగా ఉండడంతో చెత్తాచెదారంతో కంపతో పెరకపోవడం జరిగిందని ఆరోపిస్తూ, నిరుపేదలకు అట్టి ఇండ్లను పంచి ఇవ్వాలని స్థానిక ఆర్డిఓ కార్యాలయం ముందు సిపిఎం ఆధ్వర్యంలో పేదలతో కలిసి నిరసన కార్యక్రమాన్ని చేపట్టి కార్యాలయ సిబ్బందికి వినతిపత్రాన్ని అందజేయడం జరిగిందని పేర్కొంటూ ఇప్పటికైనా స్థానిక ఎమ్మెల్యే యశస్విని రెడ్డి వెంటనే స్పందించి కేంద్రంలో నిర్మించి ఉన్న 280 డబుల్ బెడ్ రూమ్ ఇండ్లను అర్హులైన పేదలను గుర్తించి పంపిణీ చేసి వారిని ఆదుకోవాలని కోరుతూ లేని ఎడల రాబోయే రోజుల్లో నిరుపేదలందరినీ ఐక్యం చేసి డబుల్ బెడ్ రూములు పంచేవరకు సిపిఎం ఆధ్వర్యంలో దశలవారీగా ధర్నాలు వస్తా రోకోలు లాంటి కార్యక్రమాలతో పాటు నిరాహార దీక్ష వంటి కార్యక్రమాలను కూడా చేయడానికి సిద్ధంగా ఉన్నామని అన్నారు.ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కమిటీ సభ్యుడు జమ్ముల శ్రీనివాస్, ధరావత్ యాకన్న, మండల నాయకులు బోరా స్వామి, ఎండి నజీర్,గజ్జి రామ్మూర్తి తో పాటు అర్హులైన నిరుపేదలు తదితరులు పాల్గొన్నారు.

# విద్యుత్ తీగలు తగిలి పాడి గేదె మృత్యువాత



గూడూరు ప్రతినిధి మే 17 నిజం చెబుతాం గూడూరు మండలం రాములుతండా లో రాత్రి కురిసిన వర్షం కు విద్యుత్ తీగలు తెగి పడడం తో ఇదే గ్రామానికి చెందిన బానోత్ రాజేందర్ అనే రైతు కు చెందిన పాడి గేదె మేత మేస్తున్న క్రమంలో తెగి పడిన విద్యుత్ వైర్ తగిలి మృత్యువాత పడినట్లు రైతు తెలిపారు.90 వేల రూపాయలు పెట్టుబడి పెట్టి గత కొన్ని రోజుల క్రితం మే ఈ గేదె ను కోనుగోలు చేసినట్లు, ఇప్పుడు 90 వేల రూపాయలు నష్టం వాటిల్లింది అని రైతు రాజేందర్ ఆరోపించారు.తనకు కలిగిన నష్టానికి పరిహారం ఇవ్వాలని అధికారులను కోరారు.

# పాటి మీద గల వీరబ్రహ్మేంద్ర స్వామి దేవాలయంలో ఘనంగా స్వామి వారి ఇరవై వార్షికోత్సవం కార్యక్రమాలు



తొర్రూరు మే 17 (నిజం చెప్పుతాం) పట్టణ కేంద్రంలోని క%శీ%టాయపాలెం రోడ్డులో పాటి మీద గల శ్రీమాత గోవిందమాంబ సమేత వీరబ్రహ్మేంద్ర స్వాముల వారి దేవాలయంలో స్వామివారి 20వ వార్షికోత్సవ కార్యక్రమాలు ఆలయ నిర్వహణ నిధి కమిటీ ఆధ్వర్యంలో ఘనంగా జరిగాయి.ఈ సందర్భంగా జరిగిన ఈ కార్యక్రమాల్లో భాగంగా స్వామివారికి సుప్రభాత సేవతో మొదలుకొని మూలవిరాట్ లకు పంచామృత అభిషేక పూజా కార్యక్రమాలు వైభవ వేదంగా జరిగాయి.అనంతరం యజ్ఞ ప్రధాన చార్యులు బ్రహ్మశ్రీ ఇటికేల విశ్వప్రకాశాచార్యులు వారి ఆధ్వర్యంలో శిష్య బృందం శ్రీ వీరబ్రహ్మేంద్ర స్వాముల వారి దేవాలయ ప్రధాన అర్చకులు బ్రహ్మశ్రీ రామగిరి విక్రం శర్మ,రాగి భాస్కరాచార్యులు గణాధిపతి పూజ పుణ్యాహవాచనము ప్రధాన కలశ స్థాపన బ్రహ్మ పీఠ దేవత ఆవాహనములు వీరబ్రహ్మేంద్ర స్వాముల వారికి సరస్వతి అమ్మవార్లకు అష్టోత్తర శతనామ పూజలు వీరబ్రహ్మేంద్ర స్వాముల వారి మూల మంత్ర హవనములు గాయత్రి మొదలగు సకల దేవతల హోమములు పూర్ణాహుతి మహా నైవేద్యం శాంతి కళ్యాణం మంత్రపుష్ప తీర్థప్రసాద వినియోగం మొదలగు కార్యక్రమాలు నిర్వహించినారు అనంతరం మహా అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ఆలయ నిర్వహణ శాశ్వత నిధికమిటీ అధ్యక్షులు కల్లూరి నాగేంద్ర చారి ప్రధాన కార్యదర్శి తంగేళ్లపల్లి పూర్ణాచారి కోశాధికారి అలుగోజు చంద్రశేఖరాచారి,ఉపాధ్యక్షులు బోగోజు సదానంద చారి పబ్బోజు వెంకటాచారి సహాయ కార్యదర్శులు అబ్బనపురి పూర్ణాచారి రాగి శ్రీనివాసా చారి,గజ్జల వెంకటేశ్వర్లు ఆలయ మహిళా ఉత్సవ కమిటీ అధ్యక్షులు ఇటికేల విజయలక్ష్మి కార్యదర్శి సిరికొండ సరస్వతి కోశాధికారి కల్లూరి కళావతి ఉపాధ్యక్షులు కల్లూరి స్వరూప కల్లూరి కళావతి,మండల కార్పెంటర్ అసోసియేషన్ అధ్యక్షులు కార్యదర్శి సల్వోజు దేవేంద్ర చారి అంజనాచారి ఆలయ శాశ్వతనిధి సభ్యులు రుద్రోజు జగన్నాథ చారి చేన్నోజు విజయ్ కుమార్,కాసోజు శ్రీనివాసచారి పూసాల భాస్కరాచారి గజ్జల ఉపేంద్ర చారి బోల్లోజు హరిమోహనాచారి రుద్రోజు వీర బ్రహ్మచారి,భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# బోర్ల క్రింద ఆయిల్ పామ్, పండ్ల తోటలు, ఉద్యాన పంటలు సాగు చేయాలి...



బిమార్కెట్ డిమాండ్ ఉన్న పంటల సాగు. మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి, మే 17,( నిజం చెపుతాం న్యూస్).ప్రత్యామ్నాయ పంటల సాగు గడప గడపకు ఆయిల్ పామ్ సాగు పెరిగిన పామాయిల్ గెలల ధరలు ఒక టన్ను పామాయిల్ గెలల ధర రూ. 21,000/- ఒక ఎకరానికి పామాయిల్ గెలల దిగుబడి పది టన్నులు ఒక ఎకరానికి లక్షకు పైగా ఆదాయం నెలనెలా స్థిరమైన ఆదాయం – ఆయిల్ పామ్ తోనే సాధ్యం:: జిల్లా ఉద్యానవన మరియు పట్టు పరిశ్రమ శాఖ అధికారి జినుగు మరియన్న శనివారం జినుగు మరియన్న, జిల్లా ఉ ద్యాన పట్టు పరిశ్రమ అధికారి దంతాలపల్లి, నెల్లికుదురు మండలాలలోని పలు గ్రామాలలోని సాగులో ఉన్న ఆయిల్ పామ్ మరియు ఉద్యాన పంటలను పరిశీలించి మేలైన యాజమాన్య పద్దతులను తెలిపినారు. రైతులు పంట మార్పిడి చేసి మార్కెట్ డిమాండ్ ఉన్న ఆయిల్ పామ్, పండ్ల తోటలు, కూరగాయలు, పూలు, మల్బరీ, మునగ, వెదురు, తేనె టీగల పెంపకం, మొదలైన వాటిని చేపట్టి ఆర్థికంగా ఎదగాలని తెలిపినారు. ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు.ప్రతి రైతు పొలం గట్ల మీద, పొలం చుట్టూ, పెరట్లో, ఆయిల్ పామ్, పండ్ల తోటలలో అంతర పంటలుగా, డాబాల మీద, ఇంటి ముంగిట రోజువారి అవసరాల నిమిత్తం అన్ని రకాల కూరగాయలను సాగు చేసుకోవాలని, కూరగాయల సాగులో మేలైన యాజమాన్య పద్ధతులు, నూతన రకాల సాగు, ప్రోట్రేస్లలో నారు పెంపకం, ఎత్తు మడులు, మల్చింగ్, బిందు సేద్యం, ఫర్టిగేషన్, వేప పిండి, ఆముదం పిండి వాడకం, వేప నూనె పిచికారి చేయటం, పసుపు రంగు అట్టల వాడకం, సిఫారసు చేసిన ఎరువులు వాడటం, పందిరిపై కూరగాయల సాగు, ట్రెల్లిస్ మెథడ్ లో టమాటా సాగు మొదలైన పద్ధతులు పాటించాలన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా ఆయిల్ పామ్ ఫీల్డ్ అధికారి అఖిల్ మరియు సాయి పునీత్, రైతులు రూపిరెడ్డి గోపాల్ రెడ్డి, రాజమల్లు తదితరులు పాల్గొన్నారు.

# నూతన ఏసీపీ ని కలిసిన ఎన్ హెచ్ ఆర్ సి (ఎన్జీవో) కమిటీ సభ్యులు

**- వరంగల్ జిల్లా చైర్మన్ డ్యాగల శ్రీనివాస్**




నర్సంపేట నియోజకవర్గ ఇంచార్జి మే 17(నిజం న్యూస్)వరంగల్ జిల్లా నర్సంపేటకు నూతనంగా వచ్చిన అసిస్టెంట్ కమిషనర్ ఆఫ్ పోలీస్ (ఏసీపీ) రవీందర్ రెడ్డి ని నేషనల్ హ్యూమన్ రైట్స్ కౌన్సిల్ (ఎన్జీవో) కమిటీ సభ్యులు జిల్లా వైస్ చైర్మన్ భూక్య భద్రునాయక్, జనరల్ సెక్రటరీ చెన్నూరి రవి ల ఆధ్వర్యంలో ఉమ్మడి వరంగల్ జిల్లా ఇంచార్జ్ మరియు వరంగల్ జిల్లా చైర్మన్ డ్యాగల శ్రీనివాస్ శనివారం రోజున మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా జిల్లా చైర్మన్ డ్యాగల శ్రీనివాస్ మాట్లాడుతూ నర్సంపేట నియోజకవర్గ వ్యాప్తంగా యువత విచ్చలవిడిగా దొరుకుతున్న గంజాయి మత్తుకు బానిసలు అవుతు ఎక్కడపడితే అక్కడ ఘర్షణలకు పాల్పడుతూ నియోజకవర్గ ప్రజలను భయభ్రాంతులకు గురి చేస్తున్నారని అటువంటి వారిని గుర్తించి అరికట్టడంలో మీ పోలీసు అధికారులు కఠినంగా చర్యలు తీసుకోవాలని తెలియజేయడం జరిగిందన్నారు. అంతే కాకుండా గుట్కా, తంబాకు లాంటివి నియోజకవర్గం ఇష్టానుసారంగా విక్రయించడం జరుగుతుందని వాటిని అమ్ముతున్న వారిపై కఠిన చర్యలు తీసుకోవాలన్నారు.దీంతోపాటు ఇష్టానుసారంగా వ్యవహరించే భూ దందా దారులను, రౌడీ షీటర్ల పట్ల కూడా దృష్టి సారించాలని అన్నారు. దానికి ఏసీపీ రవీందర్ రెడ్డి సానుకూలంగా స్పందించినట్ల తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా వైస్ చైర్మన్ భూక్య భద్రునాయక్, జిల్లా జనరల్ సెక్రటరీ చెన్నూరి రవి, జిల్లా సెక్రటరీలు మద్దెల శ్యామ్ కుమార్, గాదగోని బిక్షపతి, కొమ్ముక బాబు, జిల్లా యూత్ చైర్మన్ గోపగాని నాగరాజు, జిల్లా మహిళా సెక్రటరీ బండి విజయ, చెన్నారావుపేట మండల మహిళా చైర్మన్ ముంజలక్ష్మి, జిల్లా కౌన్సిల్ మెంబర్లు గుండు బాబ్జీ, కర్రి శివాజీ లతో పాటు సభ్యులు పాల్గొన్నారు.

# ధాన్యం కొనుగోలు కేంద్రాల సందర్శన



– జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్.మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి, మే17,(నిజం చెపుతంన్యూస్)బిధాన్యం కొనుగోలు, రవాణా చేయు సందర్భంలో అధికారులు అప్రమత్తంగా ఉండాలిబిప్రభుత్వం సూచించిన ప్రకారం రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా ధాన్యం కొనుగోలు నిర్వహించాలి.శనివారం జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్ నెల్లికుదురు మండలంలోని నెల్లికుదురు, మదనతుర్తి, ఎర్రబెల్లిగూడెం వద్ద కొనుగోలు కేంద్రాలను సందర్శించారు. షందర్భంగా కలెక్టర్ ధాన్యం కొనుగోలు కేంద్రాలలో నిర్వహిస్తున్న రిజిష్టర్ లను పరిశీలించారు. కొనుగోలు కేంద్రానికి వచ్చిన ధాన్యాన్ని వెంట వెంటనే మిల్లులకు తరలించాలని, కొనుగోలు కేంద్రాలలో సరిపడా గన్ని బ్యాగులు, టార్పాలిన్ లు అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని, వాతావరణ మార్పు దృష్ట్యా అకాల వర్షాలు సంభవించే అవకాశం ఉన్నందున కొనుగోలు కేంద్రాలలో ధాన్యం తడవకుండా ప్రత్యామ్నాయ ఏర్పాట్లతో సిద్దంగా ఉండాలని సూచించారు,ప్రభుత్వ సూచించిన ప్రకారం రైతుల నుండి ధాన్యంలో సేకరించడం జరుగుతుందని రైతులు ఎలాంటి ఆందోళన పడాల్సిన అవసరం లేదని అన్నారు, ధాన్యం కొనుగోళ్లు, రవాణా చేయు సందర్భంలో కేంద్రాల నిర్వహకులు సంబంధిత అధికారులు, కాంట్రాక్టర్స్, ప్రతి ఒక్కరూ అప్రమత్తతతో ఉండాలన్నారు,గత ఏడాదితో పోలిస్తే జిల్లాలో ఈ సంవత్సరం అధిక దిగుబడి ఉన్నందున అందుకు అనుగుణంగా కొనుగోలు కేంద్రాలు , తదితర అంశాలపై జిల్లా యంత్రాంగం తగిన చర్యలు తీసుకుందని తెలిపారు,క్లస్టర్ అధికారులు, తహసిల్దార్లు సంబంధిత కేంద్రాల వద్ద ఉదయం, మధ్యాహ్నం, సాయంత్రం, సందర్శిస్తూ డిమాండ్ కనుగుణంగా లారీలను సిద్ధంగా ఉంచుకోవాలని సూచించారు, ఎవరైనా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు, వేసవి తీవ్రత నేపథ్యంలో కేంద్రాల వద్ద త్రాగునీరు సౌకర్యం కల్పించాలని, వైద్య సౌకర్యాలు ఓ ఆర్ ఎస్, తదితర మందులను అందుబాటులో ఉ ంచుకోవాలని కోరారు, అనంతరం ఎర్రబెల్లి గూడెం సబ్ సెంటర్ ని తనిఖీ చేశారు. సబ్ సెంటర్ లో అందుబాటులో ఉన్న సౌకర్యాలు, అక్కడ పనిచేస్తున్న సిబ్బంది పనితీరు, తనిఖీ చేసి ప్రస్తుత వేసవికాలం నేపథ్యంలో ప్రజలకు ఓఆర్ఎస్ , మందులు సిద్ధంగా ఉంచుకోవాలని ఎండ తీవ్రత వడగాలుల పై అవగాహన కల్పించాలని సూచించారు,జిల్లా కేంద్రం కలెక్టరేట్ లో అదనపు కలెక్టర్ (రెవెన్యూ) , కె.వీరబ్రహ్మచారి, ధాన్యం కొనుగోళ్లపై అందుబాటులో ఉంటారని ప్రత్యేక కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేసి ఈ సమస్యలు వచ్చిన వెంటనే సంప్రదించాలని ఆయన కోరారు, ఈ సందర్శనలో నెల్లికుదురు మండల ప్రత్యేక అధికారి, జిల్లా ఉద్యానవన అధికారి జీనుగు మరియన్న, స్థానిక తహసిల్దార్ కె.రాజు, రైతులు తదితరులు ఉన్నారు.

# గొల్లకురుమలకు ఇచ్చిన హామీలను అమలు చేయాలి

**- పశుసంవర్ధక శాఖకు మంత్రిని కేటాయించాలి.**

**- జిఎంపిఎస్ జిల్లా కార్యదర్శి పరికి మధుకర్.**



నర్సంపేట నియోజకవర్గ ఇంచార్జి మే 17(నిజం న్యూస్)రాష్ట్ర ప్రభుత్వం గొల్లకురుమలకు ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని,పశుసంవర్ధక శాఖకు మంత్రిని కేటాయించాలి, గొర్రెలు,మేకల పెంపకందార్ల సంఘంట%+వీూా%ఱ వరంగల్ జిల్లా కార్యదర్శి పరికి మధుకర్ ప్రభుత్వం డిమాండ్ చేశారు.లి లిశనివారం రోజున వరంగల్ జిల్లా నర్సంపేట పట్టణ కేంద్రంలోని ప్రజాసంఘాల కార్యాలయంలో గొర్రెలు, మేకలు పెంపకందార్ల సంఘం వరంగల్ జిల్లా గౌరవ అధ్యక్షులు చల్ల మల్లయ్య అధ్యక్షతన నిర్వహించిన జిల్లా కమిటీ సమావేశంలో జిల్లా కార్యదర్శి పరికి మధుకర్ మాట్లాడుతూ గొల్లకురుమలకు రెండో విడత గొర్రెల పంపిణీ భాగంగా అధికారంలోకి రాగానే రెండు లక్షల రూపాయల నగదు బదిలి చేస్తామని హామీ ఇచ్చి, ఇప్పుడు గొర్రెల పంపిణీ పై ఎలాంటి కార్యాచరణ చేయడం లేదని మండిపడ్డారు. గొర్రెల కాపరుల సహకార సంఘంలకు ఎన్నికలు నిర్వహించకుండా, కాలయాపన చేస్తుందని ఆయన అన్నారు, గొర్రెలకు, మేకలకు ఉచితంగా ఇన్సూరెన్స్ చేయించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు, గత బిఆర్ఎస్ ప్రభుత్వం యాదవ, కురుమలను మోసం చేసినట్లే, నేటి కాంగ్రెస్ ప్రభుత్వం కూడా అదే పద్ధతిలో వ్యవహరిస్తుందని మండిపడ్డారు, కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి రెండు సంవత్సరాలు కవస్తున్న ఏ ఒక్క హామీని అమలు చేయకుండా, పాత ప్రభుత్వం అడుగుజాడల్లో నడుస్తుందని విమర్శించారు, గొర్రెల కోసం కటిన డిడిలను సంవత్సరం కాలం పాటు ఉంచుకొని వాపస్ ఇచ్చారని ఆయన అన్నారు, తక్షణమే ప్రభుత్వం గొల్లకురుమలకు ఇచ్చిన హామీలు భాగంగా రెండు లక్షల రూపాయలు నగదు బదిలీ చేయాలని డిమాండ్ చేశారు, ప్రమాదవశాత్తు చనిపోయిన గొర్రెల కాపారులకు 10 లక్షల ఎక్స్గ్రేషియా ఇవ్వాలని, 50 సంవత్సరాలు నిండిన గొల్లకురుమలకు 5000 రూపాయల పింఛన్ కేటాయించాలని, ఖాళీగా ఉన్న వెటర్నరీ పోస్టులను భర్తీ చేయాలని, ప్రతి గ్రామంలో వెటర్నరీ హాస్పటల్ నిర్మించాలని, మేత భూముల కోసం కేటాయించిన 559,1016 జీవోలు పకడ్బందీగా అమలు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు, ఇచ్చిన హామీలను, సమస్యలను పరిష్కరించకుంటే పెద్ద ఎత్తున ఆందోళన, పోరాటాలు చేస్తామని ప్రభుత్వాన్ని హెచ్చరించారు, ఈ కార్యక్రమంలో కుక్కల సతీష్,జక్క రవి,కుక్కల రాజు, నాంచారి కుమారస్వామి, జన్ను రమేష్,కావటి నరసింహారావు, రాజ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# వరి ధాన్యం రవాణా చేయడంలో జాప్యం ఎందుకు

**- ఎంపీ మల్లు రవి**



మ్మడి మహబూబ్ నగర్ బ్యూరో మే 17 (నిజం చెపుతాం)నాగర్ కర్నూల్ నియోజకవర్గం బిజినపల్లి మండల తహసీల్దార్ ఆఫీస్ నీ ఆకస్మికంగా తనిఖీ చేసిన ఎంపీ మల్లు రవి .వరి ధాన్యం సేకరించి వడ్లు రవాణా చేయడంలో ఆలస్యం ఎందుకు జరుగుతుందో సంబంధిత నాగర్ కర్నూల్ జిల్లా అధికారులతో మాట్లాడి ఎందుకు వరి ధాన్యం రవాణా చేయడంలో జాప్యం జరుగుతుందొ తెలియజేలని తెలియజేశారు. రాష్ట్ర ప్రభుత్వం వరి ధాన్యం కొనుగోలు చేయడానికి అన్ని ఏర్పాట్లు చేసిన ఎందుకు రైతుల నుండి వడ్లు కొనుగోలు చేయడంలో జాప్యం జరుగుతుంది అని సంబంధిత అధికారులకు హెచ్చరించిన నాగర్ కర్నూల్ పార్లమెంట్ సభ్యులు డాక్టర్ మల్లు రవి.వరి ధాన్యం కొనుగోలు చేశాక వాటిని మిల్లులకు తరలించడానికి ఎందుకు ఆలస్యం అయితుంది అని అధికారులను అడిగి ఆరా తీశారు.అదేవిధంగా వడ్లు రవాణా చేసే రవాణా కాంట్రాక్టర్లతో మాట్లాడి త్వరగా మిల్లులకు తరలించాలని, వడ్లు తరలించడంలో ఆలస్యం చేస్తే మీ లైసెన్స్ లు రద్దు చేస్తామని హెచ్చరించారు.అదేవిధంగా వడ్లు అకాల వర్షాలకు తడవకుండా టార్పాన్ లను ఐకేపీ సెంటర్ లో అందుబాట్లో ఉంచాలని అధికారులకు ఆదేసించారు.

# ఎమ్మెల్యేను విమర్శిస్తే ఊరుకునేది లేదు...

## - మండ్ల దేవన్న నాయుడు ఉద్యమకారుల ఫోరం జిల్లా ప్రధాన కార్యదర్శి



ఉమ్మడి మహబూబ్ నగర్ బ్యూరో మే 17 (నిజం చెపుతాం)వనపర్తి ఎమ్మెల్యే మెఘారెడ్డిపై బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు గట్టు యాదవ్ చేసిన అనుచిత వ్యాఖ్యలు వెనక్కి తీసుకొని ఎమ్మెల్యేకు క్షమాపణ చెప్పాలని, ఉద్యమకారుల ఫోరం వనపర్తి జిల్లా ప్రధాన కార్యదర్శి కాంగ్రెస్ నేత మండ్ల దేవన్న నాయుడు హెచ్చరించారు.నిన్న వనపర్తి లో టిఆర్ఎస్ ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఎమ్మెల్యే మెఘారెడ్డిపై విమర్శలు చేయడం పట్ల శనివారం నాడు మండ్లదేవన్న నాయుడు స్పందించారు. గత బిఆర్ఎస్ ప్రభుత్వ హాయంలో మాజీ మంత్రి నిరంజన్ రెడ్డి అక్రమాలు, దౌర్జన్యాలు, కబ్జాలకు పాల్పడిందని రాష్ట్ర మరియు వనపర్తి నియోజకవర్గం కోడై కూస్తుంటే మా సార్ సుద్ధపూస అని చెప్తున్నారు.మాజీ మంత్రి ఎవరికి సాయం చేసిన ప్రచారం చేసుకోలేదు, అని అన్నావు కదా అసలు మాజీ మంత్రి ఎవరికి సాయం చేసిండు కనుక ఆయనచెప్పుకోవడానికి?2002 తెలంగాణఉద్యమకారులను 19 సంవత్సరాలు వాడుకొని సర్వ నాశనం చేసి భ్రష్టి పట్టించారాని విమర్శించారు. ఎమ్మెల్యేమెఘారెడ్డి వనపర్తి అభివృద్ధి కోసం నిరంతరం కృషి చేస్తూ నియోజకవర్గానికి పెద్ద జీతగాడిలా పనిచేస్తున్నాడు. సీఎం రేవంత్ రెడ్డి తో మాట్లాడి వనపర్తి అభివృద్ధి కోసం ప్రత్యేకంగా ఇటీవల 1000 కోట్ల రూపాయలు నిధులు తీసుకొచ్చిన విషయం మర్చిపోయారా అని బిఆర్ఎస్ నాయకులకు ప్రశ్నించారు. మీ గురువు మాజీ మంత్రి సహకారంతో వనపర్తి మున్సిపల్ చైర్మన్ గా నాలుగు సంవత్సరాలు కొనసాగి కబ్జాలకు తెరలేపి వేలకోట్ల రూపాయల ప్రజాధనం, ప్రభుత్వ నిధులను కొల్లగొట్టావని వనపర్తి పట్టణ ప్రజలు అనుకుంటున్నారన్నారు నువ్వు ఎమ్మెల్యే ను విమర్శించడం విడ్డూరంగా ఉందని గట్టు యాదవును దేవన్న నాయుడు ఎద్దేవ చేశారు. నిరుపేద కుటుంబంలో దురదృష్టం కొద్ది ఎవరైనా చనిపోతే ఆ కుటుంబానికి5000రూ, ఆర్థిక సహాయం చేస్తే వెటకారంగా మాట్లాడడం సరికాదు.మాజీ మంత్రి నిరంజన్ రెడ్డి ప్రోత్సాహంతో చైర్మన్ గా నువ్వు చేసిన లక్షల కోట్ల అవినీతి అక్రమాలను బయటపెట్టి ప్రజాక్షేత్రంలో నిన్ను దోషిగా నిలబెట్టడమే మా కాంగ్రెస్ పార్టీ పై ఉన్న బాధ్యత అని అన్నారు.గట్టు యాదవ్ నువ్వు ఎమ్మెల్యే మెఘారెడ్డి ని విమర్శిస్తే ఊరుకునేది లేదని దేవన్న నాయుడు హెచ్చరించారు.

# భూమి కలిగిన ప్రతి రైతుకు రైతుగుర్తింపు కార్డు...



వెల్దండ( నిజం చెపుతాం) మే 17: వెల్దండ మండల చొక్కన్నపల్లి, పెద్దాపూర్ లో శనివారం ఫార్మర్ రిజిస్ట్రీ ద్వారా రైతులందరికీ కేంద్ర ప్రభుత్వం ప్రత్యేక గుర్తింపు కార్డు ను అందజేసేందుకు శ్రీకారం చుట్టిందని అగ్రికల్చర్ ఏఈఓ గణేష్ తెలిపారు. ఇందుకు ప్రభుత్వం ప్రత్యేక మొబైల్ యాప్ రూపొందించిందని, ఆన్లైన్ ద్వారా రైతులు వివరాలన్నీ నమోదు చేసుకోవాలన్నారు. ఆధార్ తో దేశంలో ప్రతి పౌరునికి గుర్తింపు ఇచ్చినట్లు, ఫార్మర్ రిజిస్ట్రీ ప్రతి రైతుకు 11 నెంబర్లతో కోడ్ కేటాయించాలని కేంద్ర ప్రభుత్వం నిర్ణయించింది. వ్యవసాయ రంగాన్ని పూర్తిగా డిజిట లైజ్ చేయాలనే సంకల్పంతో ఈ ప్రాజెక్టు చేపట్టడం జరిగింది. రెవెన్యూ శాఖ ద్వారా సేకరించిన భూ యజమాన్య వివరములను, రైతు యొక్క ఆధార్ సంఖ్యను అనుసంధానం చేయడం ద్వారా రైతుకు గుర్తింపు కార్డును కేటాయించడం జరుగుతుంది. పిఎం కిసాన్ లబ్ధిదారులు లబ్ది పొందుటకు ప్రామాణికంగా ఫార్మర్ రిజిస్టర్లో తప్పనిసరిగా నమోదు చేసుకోవాలి అని అన్నారు.

# డి ఎం హెచ్ ఓ ని కలిసిన ఆర్ఎంపీ,పీఎంపీలు...



## - రాష్ట్ర నాయకులు స్వామి నాయుడు

ఏదుల మండలం రిపోర్టర్ 17 (నిజం చెపుతాం)వనపర్తి జిల్లా కేంద్రంలో డిఎంహెచ్ఓ డాక్టర్. శ్రీనివాస్ ని మర్యాదపూర్వకంగా కలిసినా తెలంగాణ ఆర్ఎంపీ,పీఎంపీ వెల్ఫేర్ అసోసియేషన్ రాష్ట్ర నాయకులు స్వామి నాయుడు, కృపాకర్ రెడ్డి శ్రీనివాస్ రెడ్డి మరియు వనపర్తి జిల్లా అధ్యక్షులు ఆనంద్ ప్రధాన కార్యదర్శి చిన్న డానియల్, మరియు అన్ని మండల అధ్యక్ష కార్యదర్శులు కూడా పాల్గొనడం జరిగింది

# ఫ్రెండ్లీ పోలీస్‌గా వనపర్తి జిల్లా

## - జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి





ఉమ్మడి మహబూబ్ నగర్ బ్యూరో మే 17 (నిజం చెపుతాం)శాసన సభ్యులు మాట్లాడుతూ జిల్లాలో శాంతి భద్రతలు బాగుండాలంటే పోలీస్ శాఖకు మౌలిక సదుపాయాలు బాగుండాలని అందుకు తనవంతు పూర్తి సహకారం అందిస్తానని హామీ ఇచ్చారు.శాంతి భద్రతలు, ఫ్రెండ్లీ పోలీస్ విషయంలో రాష్ట్రంలోని 33 జిల్లాల్లో వనపర్తి జిల్లాను అగ్రస్థానంలో ఉంచాల్సిన బాధ్యత పోలీసు అధికారులపై ఉందని అన్నారు. ప్రజలకు రక్షణ కల్పించే పోలీస్ కార్యాలయాలు ప్రజలకు అందుబాటులో ఉండాలనే ఉద్దేశ్యంతో డీఎస్పీ కార్యాలయాన్ని రెనోవేషన్ చేయించి నేడు పునఃప్రారంభోత్సవం చేసుకోవడం జరిగిందన్నారు.జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి మాట్లాడుతూ సబ్ డివిజనల్ పోలీస్ కార్యాలయం పట్టణంలో ఉండి ప్రజలకు అందుబాటులో ఉంటే బాగుంటుందని,జిల్లా ఎస్పీ,డీఎస్పీ చొరవ చూపడం వల్ల నిధులు మంజూరు చేయడంతో రెనోవేషన్ అనంతరం నేడు ప్రారంభించుకోవడం సంతోషంగా ఉందని, ప్రభుత్వం నుండి అద్దె చెల్లించే బాధ కూడా తప్పిందని అన్నారు. అదేవిధంగా పోలీస్ శాఖకు అవసరమైన ఇతర మౌలిక సదుపాయాలు కల్పించేందుకు జిల్లా యంత్రాంగం సిద్ధంగా ఉన్నట్లు తెలియజేశారు.జిల్లా ఎస్పీ రావుల గిరిధర్ మాట్లాడుతూ పోలీస్ శాఖ జిల్లాయంత్రాంగం,రాజకీయ నాయకులతో సమన్వయం చేసుకుంటూ జిల్లాలో ప్రజలకు శాంతి భద్రతల విషయంలో రాజీలేని కృషి చేస్తున్నామని అన్నారు.ఇక ముందు కూడా ఇదే స్ఫూర్తితో పనిచేసి వనపర్తి జిల్లాకు మంచిపేరు తెస్తామని హామీనిచ్చారు.ప్రజలకు రక్షణ కల్పించడం, శాంతి భద్రతల విషయంలో తన పోలీస్ అధికారులు ఒళ్ళు దాచుకోకుండా పనిచేస్తారని కొనియాడారు. పోలీస్ శాఖకు అండగా నిలుస్తున్న జిల్లా కలెక్టర్, శాసన సభ్యులకు ధన్యవాదాలు తెలిపారు.అంతకు ముందు శాసన సభ్యులు, జిల్లా కలెక్టర్, జిల్లా ఎస్పీ కలిసి డీఎస్పీ వెంకటేశ్వర రావును గౌరవ ప్రదంగా తన కుర్చీలో కూర్చోబెట్టారు. కార్యాలయ ఆవరణలో మొక్కలు నాటి నీరు పోశారు.డీఎస్పీ వెంకటేశ్వర రావు, మార్కెట్ యార్డు చైర్మన్ శ్రీనివాస్ గౌడ్, తహసీల్దార్ రమేష్ రెడ్డి,సి.ఐ లు, ఎస్సై లు, ఇతర పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# సబ్ డివిజనల్ పోలీస్ కార్యాలయ భవనాన్ని పునఃప్రారంభించిన ఎమ్మెల్యే..





ఉమ్మడి మహబూబ్ నగర్ బ్యూరో మే 17 (నిజం చెపుతాం) వనపర్తి జిల్లా ఎస్పీ రావుల గిరిధర్ ఐపీఎస్ చొరవ తీసుకొని పూర్వ డీఎస్పీ శాశ్వత కార్యాలయ భవనం శిథిల వ్యవస్థలో ఉన్న విషయం తెలుసుకొని వనపర్తి జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి ఐఏఎస్ సమన్వయంతో నిధుల మంజూరు చేయించి ఇవ్వగా డీఎస్పీ వెంకటేశ్వరరావు పనులు మొదలుపెట్టగా పనులు పూర్తి కావడానికి మరికొంత పైకం అవసరం కాక ఇతర అధికారులు, ప్రజాప్రతినిధుల నుండి సేకరించి భవనాన్ని కావాల్సిన మరమ్మత్తులన్నీ పూర్తి చేయించి సబ్ డివిజనల్ పోలీస్ కార్యాలయం పాత భవనాన్ని త్యాధునిక హంగులతో ఆహ్లాదకరమైన వాతావరణంలో విశాలమైన భవనాన్ని మరమ్మతులు పూర్తి చేసిన సబ్ డివిజనల్ పోలీస్ కార్యాలయాన్ని నేడు వనపర్తి శాసనసభ్యులు తూడి మేగా రెడ్డి, జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి,ఐఏఎస్, జిల్లా ఎస్పీ రావుల గిరిధర్ ఐపీఎస్ తో కలిసి ప్రారంభించారు.ఈ సందర్భంగా శాసన సభ్యులు మాట్లాడుతూ... జిల్లాలో శాంతి భద్రతలు బాగుండాలంటే పోలీస్ శాఖకు మౌలిక సదుపాయాలు బాగుండాలని అందుకు తనవంతు పూర్తి సహకారం అందిస్తానని హామీ ఇచ్చారు.శాంతి భద్రతలు, ఫ్రెండ్లీ పోలీస్ విషయంలో రాష్ట్రంలోని 33 జిల్లాల్లో వనపర్తి జిల్లాను అగ్రస్థానంలో ఉంచాల్సిన బాధ్యత పోలీసు అధికారులపై ఉందని అన్నారు. ప్రజలకు రక్షణ కల్పించే పోలీస్ కార్యాలయాలు ప్రజలకు అందుబాటులో ఉండాలనే ఉద్దేశ్యంతో డీఎస్పీ కార్యాలయాన్ని మరమ్మత్తులు చేయించి నేడు పునఃప్రారంభోత్సవం చేసుకోవడం జరిగిందన్నారు.ఈ కార్యక్రమంలో వనపర్తి డిఎస్పీ,వెంకటేశ్వరరావు, డిసిఆర్బి డిఎస్పీ, ఉమామహేశ్వరరావు, వనపర్తి సిఐ,కృష్ణయ్య, కొత్తకోట సిఐ,రాంబాబు, ఆత్మకూరు సిఐ, శివకుమార్,స్పెషల్ బ్రాంచ్ సిఐ,నరేష్, ఇన్స్పెక్టర్లు, అప్పలనాయుడు, శ్రీనివాస్, మార్కెట్ యార్డు చైర్మన్, శ్రీనివాస్ గౌడ్, వనపర్తి తహసీల్దార్, రమేష్ రెడ్డి,వనపర్తి పట్టణ ఎస్సై,హరిప్రసాద్, వనపర్తి రూరల్ ఎస్సై, జెలందర్ రెడ్డి,జిల్లాలోని ఎస్సైలు, పోలీసు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

# సబ్ డివిజనల్ పోలీస్ కార్యాలయ భవనాన్ని పున: ప్రారంభం

## - జిల్లా ఎస్పీ రావుల గిరిధర్





ఉమ్మడి మహబూబ్ నగర్ బ్యూరో మే 17 (నిజం చెపుతాం)వనపర్తి జిల్లా ఎస్పీ రావుల గిరిధర్ ఐపీఎస్ చొరవ తీసుకొని పూర్వ డీఎస్పీ శాశ్వత కార్యాలయ భవనం శిథిల వ్యవస్థలో ఉన్న విషయం తెలుసుకొని వనపర్తి జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి ఐఏఎస్ సమన్వయంతో నిధుల మంజూరు చేయించి ఇవ్వగా డీఎస్పీ వెంకటేశ్వరరావు పనులు మొదలుపెట్టగా పనులు పూర్తి కావడానికి మరికొంత పైకం అవసరం కాక ఇతర అధికారులు, ప్రజాప్రతినిధుల నుండి సేకరించి భవనాన్ని కావాల్సిన మరమ్మత్తులన్నీ పూర్తి చేయించి సబ్ డివిజనల్ పోలీస్ కార్యాలయం పాత భవనాన్ని త్యాధునిక హంగులతో ఆహ్లాదకరమైన వాతావరణంలో విశాలమైన భవనాన్ని మరమ్మతులు పూర్తి చేసిన సబ్ డివిజనల్ పోలీస్ కార్యాలయాన్ని నేడు వనపర్తి శాసనసభ్యులు తూడి మేగా రెడ్డి, జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి,ఐఏఎస్, జిల్లా ఎస్పీ రావుల గిరిధర్ ఐపీఎస్ తో కలిసి ప్రారంభించారు.ఈ సందర్భంగా శాసన సభ్యులు మాట్లాడుతూ... జిల్లాలో శాంతి భద్రతలు బాగుండాలంటే పోలీస్ శాఖకు మౌలిక సదుపాయాలు బాగుండాలని అందుకు తనవంతు పూర్తి సహకారం అందిస్తానని హామీ ఇచ్చారు.శాంతి భద్రతలు, ఫ్రెండ్లీ పోలీస్ విషయంలో రాష్ట్రంలోని 33 జిల్లాల్లో వనపర్తి జిల్లాను అగ్రస్థానంలో ఉంచాల్సిన బాధ్యత పోలీసు అధికారులపై ఉందని అన్నారు. ప్రజలకు రక్షణ కల్పించే పోలీస్ కార్యాలయాలు ప్రజలకు అందుబాటులో ఉండాలనే ఉద్దేశ్యంతో డీఎస్పీ కార్యాలయాన్ని మరమ్మత్తులు చేయించి నేడు పునఃప్రారంభోత్సవం చేసుకోవడం జరిగిందన్నారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి మాట్లాడుతూ..సబ్ డివిజనల్ పోలీస్ కార్యాలయం పట్టణంలో ఉండి ప్రజలకు అందుబాటులో ఉంటే బాగుంటుందని, జిల్లా ఎస్పీ,డీఎస్పీ చొరవ చూపడం వల్ల నిధులు మంజూరు చేయడంతో మరమ్మత్తులు చేయించి నేడు ప్రారంభించుకోవడం సంతోషంగా ఉందని, ప్రభుత్వం నుండి అద్దె చెల్లించే బాధ కూడా తప్పిందని అన్నారు. అదేవిధంగా పోలీస్ శాఖకు అవసరమైన ఇతర మౌలిక సదుపాయాలు కల్పించేందుకు జిల్లా యంత్రాంగం సిద్ధంగా ఉన్నట్లు తెలియజేశారుఎస్పీ మాట్లాడుతూ.. పోలీస్ శాఖ జిల్లా యంత్రాంగం,రాజకీయ నాయకులతో సమన్వయం చేసుకుంటూ జిల్లాలో ప్రజలకు శాంతి భద్రతల విషయంలో రాజీలేని కృషి చేస్తున్నామని అన్నారు.ఇక ముందు కూడా ఇదే స్ఫూర్తితో పనిచేసి వనపర్తి జిల్లాకు మంచిపేరు తెస్తామని హామీనిచ్చారు.ప్రజలకు రక్షణ కల్పించడం, శాంతి భద్రతల విషయంలో తన పోలీస్ అధికారులు ఒళ్ళు దాచుకోకుండా పనిచేస్తారని కొనియాడారు.ఈ కార్యక్రమంలో వనపర్తి డిఎస్పీ,వెంకటేశ్వరరావు, డిసిఆర్బి డిఎస్పీ, ఉమామహేశ్వరరావు, వనపర్తి సిఐ,కృష్ణయ్య, కొత్తకోట సిఐ,రాంబాబు, ఆత్మకూరు సిఐ, శివకుమార్,స్పెషల్ బ్రాంచ్ సిఐ,నరేష్, ఇన్స్పెక్టర్లు, అప్పలనాయుడు, శ్రీనివాస్, మార్కెట్ యార్డు చైర్మన్, శ్రీనివాస్ గౌడ్, వనపర్తి తహసీల్దార్, రమేష్ రెడ్డి,వనపర్తి పట్టణ ఎస్సై,హరిప్రసాద్, వనపర్తి రూరల్ ఎస్సై, జెలందర్ రెడ్డి,జిల్లాలోని ఎస్సైలు, పోలీసు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# బీసీ చైతన్య సదస్సు కరపత్రం విడుదల...

శ్రీరంగాపూర్ మండలం రిపోర్టర్ 17(నిజం చెపుతాం)శ్రీరంగాపూర్ మండల కేంద్రంలో నేడు ఎస్సీ ఫెడరేషన్ ఆధ్వర్యంలో ఈనెల 22 నా కొత్తకోటలో జరిగే బీసీ చైతన్య సదస్సు కరపత్రంలో శ్రీరంగాపూర్ జ్యోతిరావు పూలే చౌరస్తానందు బీసీ ఫెడరేషన్ ఆధ్వర్యంలో విడుదల చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా రాష్ట్ర ఎస్సీ ఫెడరేషన్ కార్యదర్శి బహుజన రమేష్, ఎస్సీ ఫెడరేషన్ జిల్లా సోషల్ మీడియా కన్వీనర్ జే ఆశన్న, పెబ్బేర్ మండల బీసీ ఫెడరేషన్ అధ్యక్షులు మన్యం ముదిరాజు బీసీ, మరియు ఎస్సీ ఫెడరేషన్ ఈనెల 22న కొత్తకోటలో జరిగే బీసీ చైతన్య సదస్సుకు బీసీలంతా ఏకమై కదిలి మన ఐక్యత చాటాలని కోరడం జరిగింది.ఈ కార్యక్రమంలో ఎస్సీ రిజర్వేషన్ కార్యదర్శి రమేష్ జయ ఆశన్న బిజెపి రేషన్ అధ్యక్షులు మన్నెం, ముదిరాజు శ్రీరంగాపూర్ మండల అధ్యక్షులు బీసీ ఫెడరేషన్ ఆంజనేయులు బిసి ఫెడరేషన్ మహిళా అధ్యక్షురాలు ఈరపాగా కవిత మరియు తదితరులు పాల్గొన్నారు. జానంపేట గ్రామ ఎస్సీ ఫెడరేషన్ అధ్యక్షులు వీరపాగ రాఘవేంద్ర, కార్యదర్శి చందు, కోశాధికారి మల్లేష్,ఎస్సీ ఎస్టీ బీసీ నాయకులు బాలయ్య, రాజు, రవి, చంద్రయ్య, ఏదుట్ల కృష్ణయ్య, కుమ్మరి తిరుపతయ్య, పాల్గొన్నారు.



# తాలూ,తరుగుతో సతాయిస్తే ఊరుకునేది లేదు

**- ధాన్యం సేకరణ జరిగిన వెంటనే రైతుకు రషీద్ తప్పకుండా ఇవ్వాలి**
**- బకాయి పడ్డ రైస్ మిల్లర్లు వెంటనే బకాయి మొత్తాన్ని చెల్లించాలి**
**- కాదు కూడదంటే కఠిన చర్యలు తప్పవు**
**- సమీక్ష సమావేశంలో మంత్రి జూపల్లి కృష్ణారావు**






ఉమ్మడి మహబూబ్ నగర్ బ్యూరో మే 17 (నిజం చెపుతాం) వరి కొనుగోలు కేంద్రంలో తూకం చేసినప్పుడే తాలు, తరుగుతో కలుపుకొని ఎన్ని క్వింటాళ్ల ధాన్యం తూకం చేశారో రైతుకు రశీదు ఇవ్వాలని నిర్లక్ష్యం చేస్తే ఊరుకునేది లేదని రాష్ట్ర ఆబ్కారీ, పర్యాటక సాంస్కృతిక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు హెచ్చరించారుశనివారం సాయంత్రం వనపర్తి పట్టణంలోని కల్యాణ సాయి గార్డెన్ ఫంక్షన్ హాల్లో జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి ఆధ్వర్యంలో స్థానిక శాసన సభ్యులు తూడి మేఘారెడ్డి అధ్యక్షతన వరి ధాన్యం కొనుగోలు, రాజీవ్ యువ వికాసం, ఇందిరమ్మ ఇళ్లు పై సమీక్ష సమావేశం నాగర్ కర్నూల్ పార్లమెంట్ సభ్యులు డాక్టర్ మల్లు రవి,దేవరకద్ర శాసనసభ్యులు మధుసూదన్ రెడ్డి పాల్గొని సమీక్షించారుఈ సమీక్ష సమావేశం ముఖ్య అతిథిగా పాల్గొన్న రాష్ట్ర మంత్రి మాట్లాడుతూ గత రబీ సీజన్ లో 90 వేల మెట్రిక్ టన్నుల వరి కొనుగోలు చేస్తే ఈ సంవత్సరం రబీ లో 3.90 లక్షల మెట్రిక్ టన్నుల వరి ఉత్పత్తి అయినట్లు తెలిపారు.అత్యధిక స్థాయిలో ఉత్పత్తి అయిన ధాన్యాన్ని కొనుగోలు చేసి రైతులకు డబ్బులు ఇవ్వడంలో ట్రాన్స్పోర్ట్, మిల్లర్ల సమస్య ఉన్నట్లు స్పష్టమవుతుందని అన్నారు.ఈ సమీక్ష సమావేశంలో డి.సి. సి బి చైర్మన్ విష్ణు వర్ధన్ రెడ్డి, వనపర్తి వ్యవసాయ మార్కెట్ యార్డ్ అధ్యక్షులు శ్రీనివాస్ గౌడ్, పెబ్బేరు వ్యవసాయ మార్కెట్ యార్డ్ అధ్యక్షురాలు ప్రమోదినీ రెడ్డి, పిసిసి సభ్యులు శంకర్ ప్రసాద్, వ్యవసాయ మార్కెట్ యార్డ్ వైస్ చైర్మన్లు రామకృష్ణారెడ్డి విజయ వర్ధన్ రెడ్డి, అదనపు కలెక్టర్ రెవెన్యూ జి వెంకటేశ్వర్లు, అదనపు కలెక్టర్ లోకల్ బాడీస్ ఇన్చార్జి యాదయ్య, ఆర్డీఓ సుబ్రమణ్యం , మదనాపూర్, కొత్తకోట మార్కెట్ చైర్మన్లు,సింగిల్ విండో చైర్మన్ లు,డీఆర్డిఒ ఉమాదేవి,హౌసింగ్ పి.డి పర్వతాలు,తహసిల్దార్, ఎంపీడీఓ లు, ట్రాన్స్పోర్ట్ కాంట్రాక్టర్లు, మిల్లర్లు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

# ఎస్టి రాజా పురం గ్రామ కమిటీ సభ్యులు వీరే



తూర్పుగోదావరి జిల్లా (రంగంపేట)మే 17..నిజం చెపుతాం న్యూస్..రంగంపేట మండలం ఎస్టి రాజాపురం గ్రామపంచాయతీలో అడబాల వెంకట్రావు ఆధ్వర్యంలో గ్రామ కమిటీలు ఏర్పాటు చేసారు.అధ్యక్షుడిగా అడబాల సాయి కృష్ణ నియమించబడ్డారు.ఉపాధ్యక్షుడిగా భేదంపూడి రవి,గ్రామ ప్రధాన కార్యదర్శి గా సూరిశెట్టి భాస్కరరావు నయమించబడ్డారు.అదేవిధంగా కార్యనిర్వాహక కార్యదర్శులను, కార్యదర్శులను, కోశాధికారిని నియమించారు. ఈ సందర్భంగా కమిటీ సభ్యులను పలువురు అభినందించారు. వారిని పూలదండలతో సత్కరించారు.

# డ్రైనేజీ వ్యవస్థ పై శ్రద్ధ తక్కువ..

**- డ్రైనేజీలలో ప్లాస్టిక్ వ్యర్థాలు**
**- పట్టించుకోని కార్పొరేషన్ అధికారులు**



మచిలీపట్నం, మే 17,నిజం న్యూస్, కృష్ణా జిల్లా బ్యూరో అధికారుల నిర్లక్ష్యం ప్రజలకు శాపంగా మారుతోంది.అధికారుల మాటలకు,చేతలకు మధ్య ఎక్కడా పొంతన లేకుండా పోయింది.పారిశుధ్యానికి అధిక ప్రాధాన్యత ఇస్తున్నాము అంటూ చెప్పే ప్రకటనలు తప్పితే,ఆచరణలో మాత్రం ఆ ప్రాదాన్యత ఎక్కడా కనిపించటం లేదు.సందుల్లో,గొందుల్లో డ్రెయినేజీ వ్యవస్థ సరిగ్గా లేదు అంటే సరిపెట్టుకోవచ్చు,కానీ ప్రధాన రహదారుల్లో సైతం డ్రైనేజీలు సక్రమంగా ఉండ టం లేదంటే అర్థం ఏమిటి.అధికారుల పర్యవేక్షణ లోపం అని అట్టే అర్థం చేసుకోవచ్చు.పట్టణంలో నీ ప్రధాన డ్రైనేజీలలో వ్యర్థాలు ఎక్కువగా పేరుకు పోతున్నాయి.ప్లాస్టిక్ కవర్లు,ప్లాస్టిక్ బాటిల్స్ ఎక్కువగా కనిపిస్తున్నాయి.వీటి కారణంగా డ్రైనేజీలలో మురుగునీరు పారుదల అంతంత మాత్రంగానే వుంటోంది.ఇప్పుడంటే వేసవి కాలం సరిపోతుంది.మరి వచ్చేది వర్షాకాలం అప్పుడు పరిస్థితి ఏమిటి అంటే సమాధానం లేదు.డ్రెయినేజీ లలో ప్లాస్టిక్ కవర్లు, ప్లాస్టిక్ బాటిల్స్ వంటి వ్యర్థాలు ఉంటే మురుగు నీరు పారతానికి అవకాశాలు చాలా తక్కువ.ఈ విషయం తెలిసికూడా మున్సిపల్ అధికారులు నిర్లక్ష్యంగా ఉండటం విశేషం.పట్టణంలోని ప్రధాన పార్కు ప్రహరీ గోడకు ఆనుకొని ఉన్న డ్రెయినేజీ లో పెద్దయెత్తున ప్లాస్టిక్ వ్యర్థాలు పేరుకు పోయాయి.రోజులు తరబడి అదేవిధంగా వుంటున్నాయి.వకవేపు డ్రైనేజీలు శుభ్రం చేస్తున్నా,మరో వేపు ఈ చెత్త ఎందుకు వస్తుంది అంటే అందుకు వ్యాపారస్తులు,ప్రజలే కారకులు.తాగిన వాటర్ బాటిల్స్,వాడేసిన క్యారీ బ్యాగుల ఇష్టాను సారం డ్రైనే జీలలో పడేస్తున్నారు.దీనికారణంగా డ్రైనేజీలు అధ్వాన్నంగా మారుతున్నాయి.కేవలం కార్పొరేషన్ అధికారులు, సిబ్బంది నే బాధ్యులను చేయలేము.ప్రజలకు సైతం భాధ్యత వుంది.దానిని విస్మరించడం వల్లే కొన్ని సమస్యలు ఎదురవుతున్నాయి.కానీ సరైన పర్యవేక్షణ లేకపోవటం వల్ల డ్రెయినేజీ వ్యవస్థ గాడితప్పుతోంది.అందుకు కార్పొరేషన్ అధికారులు, సిబ్బంది కారకులని ప్రజలు ఆరోపిస్తున్నారు.ప్రధాన రహదారి వెంబడి డ్రెయినేజీ ఈవిధంగా వుండటం ఏమి ప్రజలు అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు.ఇప్పటికైనా కార్పొరేషన్ అధికారులు తగిన చర్యలు తీసుకోవాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.

# పరిశుభ్రతలో ప్రతీ ఒక్కరు భాగస్వామి కావాలి



**- డిఆర్ఓ వెంకట్రావు**

కాకినాడ జిల్లా కాకినాడ సిటీ నిజం బ్యూరో( రామరాజు) మే 17: - పరిసరాల పరిశుభ్రత ప్రతీ ఒక్కరి జీవితంలో భాగం కావాలని జిల్లా రెవెన్యూ అధికారి జె వెంకట్రావు కోరారు. స్వచ్ఛాంధ్ర-స్వచ్ఛదివస్ కార్యక్రమంలో భాగంగా కాకినాడ కలెక్టర్ కార్యాలయంలో స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా రెవెన్యూ అధికారి వెంకట్రావు మాట్లాడుతూ ఉష్ణ తాపం నుంచి ఉపశమనం కల్గించే లక్ష్యంతో ఈ నెల స్వచ్ఛాంధ్ర కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని చెప్పారు. శనివారం నుంచి నెల రోజుల పాటు నిర్వహించే కార్యక్రమాల్లో వేడి నుంచి రక్షణ పొందే మార్గాలు, వడదెబ్బపై అవగాహన, నివారణా చర్యలను సూచించడం, చలివేంద్రాల ఏర్పాటు, మజ్జిగ, ఓఆర్ఎస్ పంపిణీ తదితర కార్యక్రమాలను నిర్వహిస్తామని తెలిపారు. పశుపక్షాదులకు సైతం త్రాగునీరు అందించే ఏర్పాటు చేయాలని కోరారు. చెట్లు వాతావరణ తాపాన్ని తగ్గిస్తాయని, కాబట్టి ప్రతీఒక్కరూ విరివిగా మొక్కలను నాటాలని సూచించారు. ప్రతీ ఒక్కరూ వ్యక్తిగత, పరిసరాల పరిశుభ్రతకు ప్రాధాన్యత ఇస్తే ఆరోగ్యకరంగా ఉంటారని డిఆర్ఓ సూచించారు. కలెక్టరేట్లో ఉన్న మొక్కలకు అందరూ నీరు వేశారు.ఈ సందర్భంగా కలెక్టర్ కార్యాలయ ఆవరణలో ఏర్పాటుచేసిన చలివేంద్రాన్ని డిఆర్ఓ ప్రారంభించి ప్రజలకు మంచినీటిని అందించారు. స్వచ్ఛాంధ్ర దివస్ సందర్భంగా క్లాప్ మిత్రలు, ఏఎన్ఎం, ఆశా వర్కర్లులను సన్మానించారు. ఈ కార్యక్రమంలో పలు శాఖల జిల్లా స్థాయి అధికారులు, కలెక్టరేట్ ఏవో రామ్మోహన రావు, వివిధ సెక్షన్ల సూపర్డెంట్లు, కలెక్టర్ కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ప్రతి ఇంటిలో మొక్కలు పెంచాలి..

**- పర్యావరణ అభివృద్ధికి జాగ్రత్తలు తీసుకోవాలి...బాపట్ల ఎమ్మెల్యే వేగేశన నరేంద్ర..**

బాపట్ల (నిజం చెపుతాం) నేటి సమాజంలో ప్రతి ఒక్కరూ స్వచ్ఛత,పచ్చదనం,పరిసరాల పరిశుభ్రతను జీవనశైలిలో ఒక భాగంగా అలవర్చుకునే దిశగా అవగాహన పెంచుకోవాలని ఇళ్లు, పరిసర ప్రాంతాలలో మొక్కలు పెంచుట ద్వారా వాతావరణ ఉష్ణోగ్రతలు తగ్గించుటకు కృషిచేయాలని బాపట్ల నియోజకవర్గ ఎమ్మెల్యే శ్రీ వేగేశన నరేంద్ర వర్మ రాజు గారు పిలుపునిచ్చారు. రాష్ట్రవ్యాప్తంగా ప్రతి నెలా మూడవ శనివారం నిర్వహించే స్వర్ణ ఆంధ్ర - స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమాన్ని ఈ నెలలో బీట్ ది హీట్ నినాదంతో నిర్వహించారు. శనివారం స్వర్ణ ఆంధ్ర- స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమంలో భాగంగా బాపట్ల పట్టణం 9వ వార్డు చిల్లర గొల్లపాలెం, మూర్తి రక్షణ నగర లో నిర్వహించిన కార్యక్రమంలో ఎమ్మెల్యే వేగేశన నరేంద్ర వర్మ రాజు గారు ప్రారంభించి మొక్కలు నాటారు..ఈ సంధర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ :-స్వర్ణాంధ్ర, స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమం లో భాగంగా మే నెలలో వేడిని తగ్గించండి ఇతివృత్తానికి అనుగుణంగా విస్తృతంగా కార్య క్రమాలు నిర్వహించాలన్నారు. స్వర్ణాంధ్ర స్వచ్ఛ ఆంధ్ర దివాస్ కార్యక్రమంలో భాగంగా పర్యావరణ స్థిరత్వం, సమాజ వాతావరణం స్థితిస్థాపనను ప్రోత్సహించే దిశగా కార్యక్రమాలను చేపడుతున్నామన్నారు. ఈ మూడవ శనివారం వేడి ప్రభావాలను తగ్గించడానికి ప్రజల్లో అవగాహన పెంచేందుకు మొక్కలను నాటాలని ఆయన అన్నారు. మే నెల ఉష్ణోగ్రతలు ఎక్కువగా ఉన్నట్లు వాతావరణ శాఖ తెలుపుతుందని వృద్ధులు, పిల్లలు, కార్మికులు, బహిరంగ కార్మికుల కోసం ఆరోగ్య శిబిరాలు ఏర్పాటు చేయాలన్నారు.ఉపాధి హామీ పనులు జరుగుతున్న పని ప్రదేశాలు, ఇండ్ల కాలనీలో ఇతర నిర్మాణ పనులు జరుగుతున్న ఆయా ప్రాంతాలలో డ్వామా సంబంధిత శాఖల అధికారులు చలి వేంద్రాలు, షెడ్ నెట్లు ఏర్పాటు, వైద్య శిబిరాలను నిర్వహించారన్నారు.ప్రభుత్వ కార్యాలయాలు తక్కువ ఆదాయ గృహాల పైక ప్పులపై సోలార్ రిఫ్లక్టివ్ వైట్ పెయింట్లను ప్రోత్స హించడం ద్వారా ఇండోర్ ఉష్ణోగ్రతలను తగ్గించేందుకు చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు.ప్రభుత్వం నిర్వహిస్తున్న స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమలో ప్రతి ఒక్కరు భాగస్వాములు కావాలని తెలిపారు. బౌగోళిక మార్పుల కారణంగా వాతావరణంలో విపరీతంగా ఉష్ణోగ్రతలు




పెరుగుతున్నాయని, ప్రజలు వడదెబ్బ తగలకుండా జాగ్రత్తలు తీసుకోవాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో డీ.ఆర్.ఓ గంగాధర్ గౌడ్, ఆర్.డి.ఓ. గ్లోరియా,మండల స్పెషల్ ఆఫీసర్ శివ లీల,తాసిల్దార్ సలీమా, బాపట్ల మున్సిపల్ కమిషనర్ రఘునాథ రెడ్డి,బాపట్ల పట్టణ అధ్యక్షులు గొలపల శ్రీనివాసరావు,ధారా అశోక్,ప్రభుత్వ వైద్యశాల డైరెక్టర్ కొల్లూరి వెంకట్రావు మరియు మునిసిపాలిటీ సిబ్బంది,వార్డు ప్రజలు,కూటమి నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

# కాకినాడలో 23 చిత్ర యూనిట్ సందడి



కాకినాడ, మే 17: కాకినాడలోని శ్రీ తిరుమల థియేటర్ లో 23 చిత్ర యూనిట్ సందడి చేసింది. శనివారం చిత్ర నటీనటులు, దర్శకులు హాజరై ప్రేక్షకులతో కలిసి కొంతసేపు సినిమాను వీక్షించారు. అనంతరం వీక్షకులతో కలిసి ముచ్చటించారు. ఈ చిత్రంలో తేజ రాయపాటి, తన్మయి నటీ నటులుగా నటించారు.

చిలకలూరిపేట ఘటన ఆధారంగా మన సమాజంలో చట్టం అందరికీ సమానంగా వర్తిస్తుందా లేదా అనే అంశంపై మంచి సందేశాత్మకంగా ఈ చిత్రాన్ని చిత్రీకరించినట్లు దర్శకుడు రాజ్ రచ్చకొండ చెప్పారు. ఈ చిత్రాన్ని ఆదరించడం ప్రేక్షకులకు ఆయన ధన్యవాదాలు తెలిపారు. తాను గతంలో మూడు చిత్రాలకు దర్శకుడిగా మరో రెండు సినిమాలకు రచయితగా వ్యవహరించానన్నారు. 1993 చిలకలూరిపేటలో జరిగిన సంఘటన ఆధారంగా ప్రేమకథతో కూడిన సందేశాలతో చిత్రంగా దీన్ని నిర్మించినట్లు చెప్పారు. స్పిరిట్ మీడియా బ్యానర్పై 23 చిత్రాన్ని నిర్మించినట్లు చెప్పారు.

ఈ కార్యక్రమంలో థియేటర్ మేనేజర్ ఎస్ శంకర్, గుప్త, తేజ, బాబు, వీర్రాజు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# హైపర్ టెన్షన్ పై అవగాహనా కార్యక్రమాన్ని నిర్వహించిన మెడికవర్ హాస్పిటల్స్ వైద్యులు

కాకినాడ జిల్లా కాకినాడ రూరల్ నిజం బ్యూరో ( రామరాజు) మే 17 :జనరల్ ఫిజీషియన్ డాక్టర్ వి ఆర్ ఆర్ వసంత కుమార్ మాట్లాడుతూ భారతదేశంలో అకాల మరణాలకు ప్రధాన కారణాల్లో హైబీపి ఒకటి. అధిక రక్తపోటు, హైపర్టెన్షన్ ఎలాంటి లక్షణాలను చూపకుండా సంవత్సరాల తరబడి శరీరంలోనే ఉండి పోతుంది. అధికార లెక్కల ప్రకారం, ప్రతి 8 మంది భారతీయులలో ఒకరు రక్తపోటుతో బాధపడుతున్నారు. శరీరంలో అధిక రక్తపోటును హైపర్ టెన్షన్ లేదా హై బ్లడ్ ప్రెషర్ అని కూడా అంటారు. ఈ సమస్య వచ్చిందంటే తీవ్రమైన గుండె జబ్బులు, కిడ్నీ సమస్యలు, మెదడు సంబంధ రక్తనాళాల్లో ఇబ్బందులు వచ్చేందుకు అవకాశాలు ఎక్కువగా ఉంటాయి.హైపర్ టెన్షన్ సమస్య ఉన్నప్పుడు రక్త నాళాలపై ఒత్తిడి పడుతూ బ్లడ్ అనేది పంప్ చేయడం జరుగుతుంది. దీంతో గుండె జబ్బులు వచ్చే అవకాశం ఉంటుంది. సాధారణంగా ఆరోగ్యంగా ఉండే వాళ్లలో రక్త పోటు 128/80 ఉండాలి. హైపర్ టెన్షన్తో బాధ పడే వాళ్లకి 130/90 లేదా అంత కంటే ఎక్కువగా ఉంటుంది. హైబీపీ చాలా ప్రమాదకరమైన సమస్య. ఇది గుండె సంబంధిత సమస్యలకు దారితీస్తుంది అని తెలిపారు. జనరల్ ఫిజీషియన్ డాక్టర్ వంశి కృష్ణ కే మాట్లాడుతూ ఈ మధ్యకాలంలో 30, 40 ఏళ్ళ వయసులో చాలా మంది గుండెపోటుకి గుర్వవడం మనం చూస్తూనే ఉన్నాం. వారందరూ ఫిట్, చురుగ్గా ఉన్నా కూడా గుండెపోటుతో మరణిస్తారు. అనారోగ్యకరమైన ఆహారం, జీవనశైలి మార్పులు , నిరంతర టెన్షన్ లేదా ఒత్తిడి, అధిక బీపీ యొక్క కుటుంబ చరిత్ర మరియు ఊబకాయం/అధిక బరువు (అధిక బిఎంఐ ), కొవ్వు ఆహారం, అదనపు ఉప్పు తీసుకోవడం, ధూమపానం మరియు అధిక మద్యపానం వంటి వాటి వల్ల ఈ హైపర్ టెన్షన్ కు గురి అవుతారు . హైపర్ టెన్షన్ అతి తీవ్రస్థాయికి పెరిగినప్పుడు వివరీతమైన తలనొప్పి నిద్రలేమి, చూపు మసకబారటం, విపరీతమైన అలసట, చెవుల్లో రింగుమని శబ్దాలు రావడం, శ్వాసతీసుకోవడంలో ఇబ్బంది, గుండె దడ, తికమక పడటం లక్షణాలు కనిపిస్తాయి. గుండెకు రక్తం అందించే ధమనులు కుచించుకుపోతాయి. మెదడులో రక్తనాళాలు చిట్లిపోయి పక్షవాతం రావచ్చు. కళ్లు దెబ్బతింటాయి. మూత్రపిండాలు, గుండె పనితీరు మందగించి ప్రాణాలకు ముప్పు రావచ్చు.




హైపర్టెన్షన్ను సులువుగా అదుపు చేయవచ్చు. ఆరోగ్యకరమైన ఆహారం, మంచి అలవాట్లతో నిరోధించవచ్చు. ప్రమాదకరస్థాయికి చేరకుండా నిరోధించేందుకు జాగ్రతగా చికిత్స అందించాలి.ప్రతి ఏడాది తప్పకుండ గుండె పరీక్షలు చేయించుకోవడం మంచిది అని అన్నారు.ఈ అవగాహనా కార్యక్రమంలో డా వసంత కుమార్ మరియు డా వంశి కృష్ణ తో మెడికవర్ హాస్పిటల్స్ కాకినాడ సెంటర్ హెడ్ శ్రీ శుభకర రావు పాల్గొన్నారు.